JANASAMAYAM FORTNIGHTLY

TGTEL/26/A2074

# జన సమయం

సామాజిక,రాజకీయ పక్షపత్రిక



**మే 4న 5 రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు**

సంపుటి : 1 సంచిక : 2 | 1-15 మే 2026 | ఎడిటర్ : వి. యాదమ్మ | పేజీలు : 52 | వెల : 20/-

## వీగిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లు



## బిసి మహిళా రిజర్వేషన్ సంగతేంటి

# మహిళా బిల్లు.. కాదది.. మారీచబిల్లు !













JANASAMAYAM FORTNIGHTLY

Registration No: TGTEL/26/A2074

# జన సమయం

## సామాజిక, రాజకీయ పక్షపత్రిక

**తెలంగాణ వ్యాప్తంగా 33 జిల్లాల్లో రాజకీయ,సామాజిక,**
**మానవీయ కథనాలు వ్రాసే జర్నలిస్టులు ,**
**వ్యాసకర్తలు మీరు వ్రాసిన కథనాలను మాకు పంపించండి .**



TGTEL/26/A2074

# జన సమయం

సామాజిక, రాజకీయ పక్షపత్రిక

H.No. 4-42-332, Chennareddy Nagar, Asbestos Colony, Hyderabad (TG) 500037

సంపుటి : 01 సంచిక : 02 1-15 మే 2026 పేజీలు : 52 వెల : 20/-

## లోపల పేజీలో....


| | |
|---|---|
| ప్రియమైన ముఖ్యమంత్రి | 5-8 |
| ఎన్నికల సమయం | 9-13 |
| ఆత్మనిర్భర గర్జన | 14-15 |
| సూపర్ ఎల్ నినో | 16-17 |
| మహిళా బిల్లు | 18 |
| ఎన్నికలు | 21 |
| ఎయిమ్స్ | 24-25 |
| మళ్లీ పుట్టిన టిఆర్ఎస్ | 26-27 |
| మహిళా రిజర్వేషన్‌బిల్లు | 28-31 |
| రాజ్యాంగం | 37-40 |
| సాహిత్యం | 43-44 |
| ఆరోగ్యం | 45 |
| క్రీడలు | 47 |
| సినిమా | 49 |


Editor, Publisher & Owned By :
**V. YADAMMA**
H.No. C154,Parvathapur Village,
Ghanapur Mandal
Wanaparthy Dist.Telangana-509380

Editor :
**V. YADAMMA**
H.No. C154,Parvathapur Village,
Ghanapur Mandal
Wanaparthy Dist.Telangana -509380
Cell : 9381205266
email : janasamayam@gmail.com

Printer : **VARDA YADAIAH**
Printed at : Mythri Art Printers,
Shop No. 10, Dcc Bank Complex,
Mahabubnagar,Telangana-509001.

Place of Publication **V.YADAMMA**
H.No. C154,Parvathapur Village,
Ghanapur Mandal, Wanaparthy Dist.
Telangana -509380
Cell : 9381205266

*Ads Manging Director*
Panditi Prudhvi Kumar Reddy
Cell : 8977022449

# సంపాదకీయం

తెలంగాణలో మండుతున్న ఎండలతో సమానంగా తెలంగాణలో రాజకీయ వేడి కూడా ప్రారంభమైంది. తెలంగాణలో ఉవ్వెత్తున ఎగిసిపడి, పదేళ్ళు పరిపాలన చేసిన టిఆర్ఎస్, బిఆర్ఎస్ పార్టీ ఇప్పుడు ప్రతిపక్షంలో ఉన్నా, పాలకపక్ష కాంగ్రెస్ పార్టీ నుండి సీనియర్ నాయకుడు, జగిత్యాల నుండి ప్రాతినిధ్యం వహించిన జీవన్‌రెడ్డి బిఆర్ఎస్ పార్టీలోకి భారీ బహిరంగ సభ ద్వారా జాయిన్ కావడం భారత రాష్ట్ర సమితికి బలం చేకూర్చింది. దీనితో భారాసా శ్రేణుల్లో ఉత్సాహం ఉప్పొంగింది. ఒకవైపు ఇది కొనసాగుతుండగానే మరోవైపు భారాసా నేత కెసిఆర్ కూతురు కల్వకుంట్ల కవిత ప్రత్యేక రాజకీయ పార్టీని పెడతానని ప్రకటించి ఏకంగా తెలంగాణ రాష్ట్ర సేనా పేరిట(టిఆర్ఎస్) ఏర్పాటు చేయడం, సొంత కుటుంబ సభ్యుల మీదనే ఘాటైన విమర్శలు చేయడం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశం అయింది. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం కాళేశ్వరం మీద విచారణ వేగవంతం చేసి సిబిఐ ద్వారా విచారణ చేయాలని గట్టిగా పట్టుబడుతుంది. కాళేశ్వరం భారాసాకు ఏటియం కార్డులా మారిందని నిరూపించే పనిలో అదే పనిగా భారాసా అవినీతిని తెలంగాణ ప్రజల ముందు ఉంచి వచ్చే ఎన్నికల్లో విస్తృత ప్రచారం చేయాలని సంకల్పించింది. భారాసా నేత కెసిఆర్ కూడా జగిత్యాల సభతో ప్రజల ముందుకు వచ్చి అధికార పార్టీ ఇచ్చిన హామీలమీద తీవ్ర విమర్శలు చేశారు. రైతు బందుతో సహా ప్రభుత్వం ప్రకటించిన హామీలు ఏవి కూడా అమలు కాలేదన్న విమర్శ బలంగా ప్రజల్లోకి వెళ్లింది.

V. yadamma

– ఎడిటర్

## ప్రియమైన ముఖ్యమంత్రి గారు......

# పాలమూరు ప్రాజెక్టుల గోస వినండి





**ఉమ్మడి మహబూబ్‌నగర్ చేపట్టిన అన్ని పెండింగ్ ప్రాజెక్టులను సత్వరం పూర్తి చేయాలని, ప్రతిపాదనలో ఉన్న ప్రాజెక్టులను వెంటనే చేపట్టాలని, ఉమ్మడి మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాలకు తీవ్ర నష్టం చేసే డిండి లిఫ్టును రద్దు చేయాలని, అందుకు వెంటనే జిల్లాలో చేస్తున్న ఆ పనులు ఆపాలని, వెంటనే ఇరిగేషన్ కమీషన్ ఏర్పర్చాలని విజ్ఞప్తితో**

పాలమూరు అధ్యయన వేదిక పక్షాన ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలలో సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించి చేపట్టవలసిన, సత్వరం పూర్తి చేయవలసిన ప్రాజెక్టుల పనులు ప్రత్యేక శ్రద్ధతో పూర్తి చేయాలని 2023 డిసెంబర్, 2024 జనవరి నెలలలో ప్రొ.జి. హరగోపాల్ ద్వారా మీకు లేఖలు అందజేశాము. మొగిలిగిద్ద గ్రామ పాఠశాల ఒక వందయాభై సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మీరు ఆ పాఠశాలను సందర్శించిన సందర్భంలో వేదిక సభ్యులం అందరం ఆ సభకు వచ్చి మీకు ప్రాతినిధ్యం అందజేశాము. గత ప్రభుత్వం మహబూబ్‌నగర్ ప్రాజెక్టులను పట్టించుకోకుండా వివక్షకు గురి చేసిన వైనాన్ని భారత్ జోడో యాత్రలో సందర్శించిన ప్రస్తుత పార్లమెంటులో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీకి లేఖ ద్వారా అందజేశాము, జిల్లా సాగునీటి ప్రాజెక్టుల పట్ల గత ప్రభుత్వం అనుసరించిన విధానాల కారణంగానే ప్రజలు గత ప్రభుత్వాన్ని అధికారానికి దూరం చేశారు. ఆ ప్రభుత్వ వివక్షను ఎదురిస్తూ పాలమూరు అధ్యయన వేదిక అనేక సమావేశాలు జరిపింది. ఉద్యమాలు నిర్వహించింది. ప్రతిపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు, ప్రజాస్వామిక వాదులు ఈ ఉద్యమాలలో, సభలలో పాల్గొన్నారు. ఒక మాటలో చెప్పాలంటే గత ప్రభుత్వ పాలన కాలమంతా సాగు నీటి సాధన కోసం జిల్లాలో అనేక ఉద్యమాలతోనే గడిచింది.



గత ప్రభుత్వ పాలన ముగిసిపోతున్న క్రమంలో అనేక హామీలతో ముందుకు వచ్చిన కాంగ్రెస్ పార్టీని ప్రజలు అధికారానికి తీసుకువచ్చారు. ఈ ప్రభుత్వం వచ్చి రెండున్నర సంవత్సరాలు కావస్తున్నది. అయినా సాగునీటి ప్రాజెక్టుల పనులు ఎక్కడివి అక్కడే వున్నాయి. మహబూబ్‌నగర్ పెండింగ్ ప్రాజెక్టులు రైతాంగాన్ని తీవ్ర ఆందోళనకు గురి చేస్తున్నాయి. ఇవి మూడు విధాలుగా ఉన్నాయి.

**1) 2005లో మరియు 2015 జూన్‌లో పనులు ప్రారంభించినా ఈనాటికీ పనులు పూర్తి చేయనివి.**

**1) మహాత్మాగాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకం**

**2) జవహర్ నెట్టెంపాడు ఎత్తిపోతల పథకం**

**3) భీమా ఫేజ్ -1 (పంచదేవపాడు సంగంబండ) ఎత్తిపోతల పథకం**

**4) భీమా ఫేజ్ -2 రామన్‌పాడ్ ఎత్తిపోతల పథకం.**

**5) కోయిల్సాగర్ ఎత్తిపోతల పథకం,**


**6) పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకం.**

పైన పేర్కొన్న వాటిలో మొదటి అయిదు చేపట్టి ఇరవై ఏండు గడుస్తున్నా అవి లక్ష్యం మేరకు సాగునీరు అందించటం లేదు. ఈ పథకాలు పంపుల సామర్థ్యం, డిశ్చార్జ్ సామర్థ్యం. కాలువల, సామర్థ్యం, నీటి నిల్వ సామర్థ్యం. లేదు కాలువల నుండి రైతులు మోటారు పంపులతో,నీరు తరలించుకుంటున్నారు. కానీ ప్రభుత్వ కాలువల కింది రైతులకు ఇచ్చినట్లుగా నీరు

ఇవ్వటంలేదు. అరవదైన పాలమూరు-రంగారెడ్డి పథకం పనులు మూడు సంవత్సరాలలో పూర్తి చేస్తామని చెప్పి వదిలేశారు. లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ పనులు అసలు ప్రారంభించలేదు. దానిని పక్కన పడేసి మోసపూరితంగా గత ప్రభుత్వం మరోసారి ఎన్నికల హామీ ఇచ్చింది. ప్రజలు నమ్మలేదు ఓడించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులందరూ హామీ ఇచ్చి అధికారం చేపట్టినా పనులు ప్రారంభించలేదు. తెలంగాణ ఉద్యమ కాలమంతా పోరాడి 2013లో కాంగ్రెస్ ప్రభుత్వ కాలంలోనే సాధించుకున్న 72 జీవోను కూడా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతుందనీ రైతులు విశాయంతో ఉన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల విశ్వాసం కాపాడుకోవాలి

**2) పనులు పూర్తయి పూర్తి ప్రయోజనం ఇవ్వని ప్రాజెక్టులు**

**1 ఆర్డీఎస్:** 1950లలో పనులు పూర్తయి 87.500 ఎకరాలకు నీరందించిన ఆర్డీఎస్ క్రమంగా శిథిలమైంది. 1980ల తరువాత నీరు రావడం తగ్గిపోయింది. ఎగువన కర్ణాటక, పొరుగున ఆంధ్ర బల ప్రయోగంతో తప్పుడు పద్ధతులతో నీరు వాడుకుంటున్నది. 15.9 టి.ఎం.సి. నీరు రావలసి వుండగా 5 టి.ఎం.సి. నీరు కూడా రావడం లేదు.



తెలంగాణ సరిహద్దు దగ్గర టెలిమెట్రీ ఏర్పాటు చేసి తెలంగాణ వాటా 15.9 టి ఎం సి నీరు సాధించే చర్యలు తీసుకోవాలి.

**2. జూరాల:** సిల్లు పేరుకుపోయింది. కుడ్ ఎడమ కాలువలకింద చివరి దాకా నీరు అందడం లేదు. అందించే చర్యలు చేపట్టాలి.

**3) ప్రతిపాదించి చేపట్టని ప్రాజెక్టులు వెంటనే చేపట్టాలి.**

1. వెల్టూరు - గొందిమల్ల బ్యారేజి (జూరాల దిగువన)
2. గట్టు ఎత్తిపోతల పథకం (20టీ.ఎం.సీ నీటి సామర్థ్యంతో)
3. చంద్రసాగర్- అమ్రాబాద్ ఎత్తిపోతల పథకం
4. 2013లో ఇచ్చిన 72 జీవోను అమలు చేస్తూ జూరాల నుండి ఎత్తిపోతల పథకం.
5. కాగ్నా నదిపై కాకరవాణి ప్రాజెక్టు సామర్థ్యం 50 వేల ఎకరాలకు నీరిచ్చే విధంగా చేపట్టాలి.
6. దుందుభి నదిపై బ్యారేజీలు నిర్మిస్తూ లక్ష ఎకరాలకు సాగునీరివ్వాలి. సీపేజీ నీటిని జిల్లా రైతాంగానిను ఉపయోగించాలి.

**4) ఉమ్మడి మహబ్‌నగర్‌కు నష్టం చేసే అక్రమ డిండి లిఫ్టు** పథకాన్ని మహబ్‌నగర్‌కు భూములు ముంచకుయి నాగార్జునసాగర్ - గొట్టు ముక్కుల పథకంగా చేపట్టాలి. మహబూబ్నగర్లో పనులు ఆపాలి. రైతుల ఆందో నివారించాలి. డిండి ఎత్తిపోతలను నల్లగొండ జిల్లాలో నాగార్జునసాగర్ నీటి నుండి చేపట్టాలని అనుకున్నారు. ఎస్.ఎల్. నీటితో చేపట్టాలనుకున్నారు. గత ప్రభుత్వం పాలమూరు- రంగారెడ్డి లిఫ్టు పథకాన్ని జూరాల నుండి కాకు దిగువన శ్రీశైలం ప్రాజెక్టుకు మార్చిన తరువాత ఈ పథకం ద్వారా నీరు తరలించే అక్రమ పనులకు తెగబ దీనిని గత ప్రభుత్వంలోని ప్రజా ప్రతినిధులు వ్యతిరేకించి అప్పటి ముఖ్యమంత్రికి లేఖ రాశారు. గత ప్ర పార్టీల అఖిలపక్షం తీవ్ర స్థాయిలో ఆందోళనలు చేపట్టింది. ప్రభుత్వం మారిన తరువాత అధికారం చె కాంగ్రెస్ పార్టీ స్వయంగా తాను నిర్వహించిన ఉద్యమం సంగతి వదిలేసి అనైతికంగా, అక్రమంగా డిండి లిఫ్ట్ పనులు కొనసాగిస్తున్నారు. అయితే ఉల్పర, గోకారం,ఇర్విన్ రిజర్వాయర్ల నిర్మాణాన్ని రైతులుఎక్కడికక్కడా ఈ పది ఏండ్లుగా అడ్డుకుంటున్నారు. ఈ జిల్లా బిడ్డగా మీరు డిండి లిఫ్టు పేరుతో భూముల ముంపు నివారించాలని తమ జీవన భవిష్యత్తు కాపాడాలని కోరుతున్నారు.

నల్గొగొండ జిల్లాలోని గొట్టుముక్కల నుండి శివన్న గూడెం దాకా అన్ని రిజర్వాయర్లకు నాగార్జున సాగర్-గొట్టుముక్కుల లిఫ్టు పథకం ద్వారా ఆ ప్రాంత రైతాంగ సాగునీటి ప్రయోజనాలు నెరవేర్చాలి.

**5. ప్రత్యేక ప్రతిపాదన**

కృష్ణా-గోదావరి లక్ష్మీదేవిపల్లిచేపల్లి అభివృద్ధి ఫరవాలి ఇదివరలో గానీ, కనెక్టయితే ఇది ప్రజాదరణ పొందుతుంది. రైతాంగ అవసరాలు, తీర్చుతుంది.

నదులను దిగుము లక్ష్మీ దేవిపల్లి దగ్గర కనెక్స్ చేయాలి తెలంగాణ రాష్ట్రంలో అత్యంత ఎత్తైన షాద్‌నగర్ దగ్గర ఈ మూడు పథకాలు అనుసంధానం చేయడం పరిమిత ప్రయోజనకరం అదే ఎగువన అనుసంధానం జరిగితే ప్రయోజనాలు అధికంగా ఉంటాయి. అన్నిటిని మించి ఎగువ ప్రాంత రైతాంగ జీవితాలు బాగుపడతాయి.

**6) ఇరిగేషన్ కమిషన్ ఏర్పాటు చేయాలి.**

తెలంగాణ రాష్ట్రం కృష్ణానది నీటి పంపిణీలో తీవ్ర అన్యాయానికి గురైంది. గోదావరి నీటి పంపి ఉన్నవి అనుకున్న కొద్ది నీరు కూడా రాష్ట్రంలోపల వినియోగంలో తీవ్ర అసమానతలున్నాయి. ఇవి రైతా పరిస్థితి కూడా ఇదే రాష్ట్రం ఏర్పడి పన్నెండు సంవత్సరాలు ముగుస్తున్నా మన రాష్ట్రం వాటా నీరు పంచలేద జీవితంలో తీవ్ర వెనుకబాటు తనానికి కారణం అవుతున్నాయి. ఈ పరిస్థితి అధ్యయనానికి నివారణ చర సూచనకు ఇరిగేషన్ కమిషన్ ఏర్పాటు చేయాలి.



రైతుల పేదరికానికి పంటలు రాకపోవడం ప్రధానకారణం తెలంగాణ రాష్ట్రంలో కొందరు రైత మూడు లేక రెండు పంటలు పండించుకోవడానికి ప్రభుత్వం నీరిస్తున్న విషయం మీకు తెలుసు. అలాగే రెతు మూడు లేక రెండు ఆదాయాలు వస్తుండగా మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాల రైతులు ఒకపంట కోసం కు నీటికి కటకట పడుతున్నారు. అంటే ఆదాయం పొందలేకపోతున్నారు. ఈ దుస్థితి కూడా మీకు తెలుసు. మార్చాలని కోరుతున్నాము.



**పాలమూరు ప్రాజెక్టులను పరిశీలిస్తున్న పాలమూరు అధ్యాయన వేదిక కమిటి రాజేంధర్‌రెడ్డి, రాఘవాచారి, హనీఫ్, ఖలీల్, చెన్నకిష్టన్న తదితరులు**

## కేరళం జనసమయం

# ముఖ్యమంత్రి పీఠం కాంగ్రెస్‌కా.... ? కమ్యూనిస్టులకా...?




ముఖ్యమంత్రి పినరయి విజయన్



ప్రతిపక్షనేత వి.డి.సతీషన్

*కేరలం శాసన సభ ఎన్నికలు కమ్యూనిస్టుల లెఫ్ట్ కూటమి, కాంగ్రెస్ పార్టీ యుడిఎఫ్ కూటమి మధ్య 140 అసెంబ్లీ నియోజకవర్గాలలో పోటీ జరిగింది. గత రెండు దఫాలుగా సిపియం పార్టీ నాయకత్వంలో ఎల్‌డిఎఫ్ కూటమి అధికారంలో ఉండగా, ఎలాగైనా ఈ సారి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం రావాలని కాంగ్రెస్ కార్యకర్తలు ఎదురు చూస్తున్నారు. బిజెపి మాత్రం నామమాత్రపు పోటీలో ఉంది. జాతీయ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ, కమ్యూనిస్టు పార్టీలు కలిసి ఉన్నా, రాష్ట్రంలో మాత్రం తీవ్రమైన పోటీ పడ్డారు.*

*కేరళ శాసనసభకు **140** మంది సభ్యులను ఎన్నుకోవడానికి **2026** ఏప్రిల్ **9**న కేరళలో శాసనసభ ఎన్నికలు జరిగాయి. ఓట్ల లెక్కింపు **2026** మే **4**న జరుగతాయి. ఎన్నికల ఫలితాలను వెంటనే ప్రకటిస్తారు.*



# తమిళనాడులో......
# డి.యం.కె × అన్నాడియంకె మధ్యలో దూసుకొచ్చిన టివికె








*తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో త్రిముఖ పోటీ జరిగింది. డి.యం.కె, అన్నాడి యంకెల మధ్య తలపతి విజయ్ పార్టీ కూడా ప్రజల మధ్యకు దూసుకొచ్చింది. డి.యం.కె పార్టీకి, కాంగ్రెస్‌పార్టీ కూడా మద్యతు ఉండగా, అన్నా డియంకెకు బిజెపి పార్టీ మద్యతు ఉంది. కానీ టివికె పార్టీ స్వతంత్రంగా పోటీ చేసింది. అయితే అధికార పార్టీ అయిన డియంకె గత ఎన్నికల్లో 133 సీట్లను సాధించి కాంగ్రెస్, విసికె, సిపిఐ, సిపియం పార్టీల మద్యతుతో ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అన్నా డియంకె పార్టీ గత ఎన్నికల్లో 60 సీట్లతో ప్రతి పక్ష హోదాలో కొనసాగింది. ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి 158 సీట్లు రావల్సి ఉంది.*



# పుదిచ్చేరిలో ముఖ్యమంత్రి ఏవరూ.... రంగస్వామియా...శివనా...








సముద్రం అంచున ఉన్న పుదుచేరి రాష్ట్రం 4 జిల్లాలు, 30 అంసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. 16 సీట్లు వచ్చిన పార్టీ ముఖ్యమంత్రి పీఠం ఎక్కుతుంది. కాంగ్రెస్, డి.యం.కె., ఎన్‌డిఎ బలపరిచిన పార్టీలు ఎన్నికల్లో పోటీ పడ్డాయి. ఈ ఎన్నికల్లో సీనియర్ నాయకుడు రంగస్వామి, మరో నాయకుడు శివలు ముఖ్యమంత్రి పీఠం కోసం పోటీ పడుతున్నారు. మే 4న వచ్చే ఫలితాలు నాయకుల భవిత్వం తేలనుంది


## పశ్చిమ బెంగాల్‌లో ...
## ముఖ్యమంత్రి మమత మళ్లీ ముఖ్యమంత్రి అవుతారా ?

## కమలం వికసించి సువేందు అధికారికి పట్టం కడతారా....






**294** అసెంబ్లీ స్థానాలు ఉన్న పశ్చిమ బెంగాల్ రాష్ట్రం **2026** అసెంబ్లీ ఎన్నికల్లో తృణముల్ కాంగ్రెస్, బిజెపి పార్టీల మధ్య హోరా హోరి పోటీ జరిగింది. **2**విడతలుగా అసెంబ్లీ ఎన్నికలను ఎన్నికల కమీషన్ నిర్ణయించింది. గతంలో **25** ఏండ్ల పాటు చక్రం తిప్పిన సిపియం పార్టీ **3**డవ స్థానంలో ఉండబోతుంది. ప్రస్థుత ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తిరిగి ముఖ్యమంత్రి పీఠాన్ని దక్కించుకొనే ప్రయత్నంలో ఉన్నారు. బిజెపి తరపున ప్రధాన మంత్రి నరేంద్రమోదీ, హోంమంత్రి అమిత్‌షా అనేక మంది జాతీయ బిజెపి నాయకులు ఈ సారి ఏలాగైనా ముఖ్యమంత్రి పీఠం దక్కించుకోవాలని కృతనిచ్ఛయంతో పనిచేశారు. గత **5**సంవత్సరాలుగా బిజెపి గట్టి ప్రయత్నం చేస్తుంది.



# అస్సాం పీఠం దక్కేది ఏవరికి




హిమంత బిశ్వశర్మ ముఖ్యమంత్రి



దేబ బ్రత సైకియా

అస్సాం అసెంబ్లీ 126 సీట్లతో కాంగ్రెస్ బిజెపి పార్టీల మధ్య అసెంబ్లీ ఎన్నికల్లో తీవ్ర పోటీ నెలకొంది అధికారంలో ఉన్న బిజెపి పార్టీ తిరిగి ముఖ్యమంత్రి పీఠాన్ని దక్కించుకుంటుందా అన్నది వేచి చూడాలి. కాంగ్రెస్ పార్టీకూడా ఎలాగైనా అస్సాంలో జెండా ఎగరవేయాలని తీవ్ర ప్రయత్నం చేస్తుంది. ప్రధానంగా కాంగ్రెస్ పార్టీ తరపున జాతీయ నాయకులు రాహుల్ గాంధీ ప్రచారం చేశారు.




బిజెపి తరపున ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కేంద్ర హోంమంత్రి అమిత్‌షాలు ఎన్నికల ప్రచారంలో తిరిగారు

# ఆకాశమే హద్దుగా 'ఆత్మనిర్భర' గర్జన: 'కావేరి 2.0'తో భారత విమానయాన రంగంలో నవ శకం



దశాబ్దాలుగా మన యుద్ధ విమానాలు పరాయి దేశాల ఇంజిన్లపైనే ఆధారపడి ఎగురుతున్నాయి. సరఫరాలో జాప్యం, సాంకేతిక ఆంక్షల మధ్య నలిగిపోతున్న భారత రక్షణ రంగానికి 'కావేరి 2.0' ఒక సంజీవనిలా మారబోతోంది. GTRE శాస్త్రవేత్తలు రూపొందిస్తున్న ఈ స్వదేశీ జెట్ ఇంజిన్ విశేషాలపై 'జన సమయం' ప్రత్యేక కథనం.

ఒక యుద్ధ విమానాన్ని తయారు చేయడం ఒక ఎత్తైతే, దాని ఇంజిన్‌ను రూపొందించడం మరో ఎత్తు. ప్రపంచంలో కేవలం నాలుగైదు దేశాల వద్ద మాత్రమే ఈ సాంకేతికత ఉంది. భారత్ గతంలో 'కావేరి' ఇంజిన్ కోసం ప్రయత్నించినప్పటికీ, బరువు మరియు ఉష్ణోగ్రత నియంత్రణ వంటి సాంకేతిక కారణాల వల్ల అది పూర్తిస్థాయిలో విజయవంతం కాలేదు. కానీ ఇప్పుడు, ఆ వైఫల్యాల నుండి నేర్చుకున్న పాఠాలతో GTRE (Gas Turbine Research Establishment) రెట్టింపు ఉత్సాహంతో 'కావేరి 2.0'కు ప్రాణం పోస్తోంది.

కావేరి 2.0 విశేషాలు:

1. శక్తి సామర్థ్యాల్లో సరికొత్త మైలురాయి:

ప్రస్తుతం మన తేజస్ యుద్ధ విమానాల్లో అమెరికాకు చెందిన GE F404 ఇంజిన్లు ఉన్నాయి. ఇవి సుమారు 84–85 kN థ్రస్ట్‌ను ఉత్పత్తి చేస్తాయి. అయితే, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని కావేరి 2.0 ఇంజిన్‌ను 90 నుండి 100 ఎన్ థ్రస్ట్ ఇచ్చేలా డిజైన్ చేస్తున్నారు. ఇది యుద్ధ విమానాలకు మెరుపు వేగాన్ని, అద్భుతమైన విన్యాస సామర్థ్యాన్ని (Maneuverability) అందిస్తుంది.

2. వాతావరణాన్ని జయించే 'ఫ్లాట్-రేటింగ్':

సాధారణంగా జెట్ ఇంజిన్లు బయటి ఉష్ణోగ్రత పెరిగినప్పుడు తమ శక్తిని కోల్పోతాయి. కానీ కావేరి 2.0 లోని 'Flat-rating సాంకేతికత వల్ల, రాజస్థాన్ ఎడారిలోని 50 డిగ్రీల ఎండలోనైనా లేదా సముద్ర తీర ప్రాంతాల్లోని అధిక తేమలోనైనా ఇంజిన్ పవర్ తగ్గకుండా స్థిరంగా పనిచేస్తుంది. ఇది భారతీయ భౌగోళిక పరిస్థితులకు అతిపెద్ద వరం.

3. పదార్థ విజ్ఞానం (Material Science):

పాత వెర్షన్ ఎదుర్కొన్న ప్రధాన సమస్య 'బరువు'. దీనిని అధిగమించడానికి ఇప్పుడు సరికొత్త కాంపోజిట్ మెటీరియల్స్ మరియు 'సింగిల్ క్రిస్టల్ టర్బైన్ బ్లేడ్లను' వాడుతున్నారు. ఇవి ఇంజిన్ బరువును తగ్గించడమే కాకుండా, సెల్సియస్ వేల డిగ్రీల వేడిని కూడా తట్టుకోగలవు.

వ్యూహాత్మక ప్రాధాన్యత: విదేశీ బంధనాల నుండి విముక్తి

ఇటీవల కాలంలో అమెరికాకు చెందినGE సంస్థ ఇంజిన్ల

సరఫరాలో జాప్యం చేయడం వల్ల మన తేజస్ మార్క్ 1A ఉత్పత్తి మందగించింది. యుద్ధ సమయంలో ఇలాంటి పరిస్థితులు ఎదురైతే అది దేశ భద్రతకు ముప్పు. కావేరి 2.0 విజయవంతమైతే :

స్వయం సమృద్ధి: ఇంజిన్ల కోసం అమెరికా లేదా రష్యా వైపు చూడాల్సిన అవసరం ఉండదు.

ఆర్థిక ఆదా: వేల కోట్ల రూపాయల విదేశీ మారక ద్రవ్యం ఆదా అవుతుంది.

డ్రోన్ టెక్నాలజీ: 2026 నాటికి ఈ ఇంజిన్ 'ఘాతక్' స్టీల్త్ డ్రోన్లలో అమర్చబడుతుంది, దీనివల్ల భారత్ డ్రోన్ వార్‌ఫేర్‌లో అగ్రగామిగా మారుతుంది.

ముందడుగు: ప్రైవేట్ భాగస్వామ్యం మరియు అంతర్జాతీయ సహకారం ఈ ప్రాజెక్టును కేవలం ప్రభుత్వ రంగ సంస్థలకే పరిమితం చేయకుండా, ప్రైవేట్ దిగ్గజాలను భాగస్వామ్యం చేయడం వల్ల సరికొత్త ఆవిష్కరణలకు పీట వేసినట్లవుతుంది. అలాగే, ఫ్రాన్స్‌కు చెందిన సఫ్రాన్ (Safran) వంటి సంస్థలతో సాంకేతిక సహకారం తీసుకోవడం ద్వారా 'కావేరి 2.0'ను అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించే అవకాశం ఉంది. 2030 నాటికి మన యుద్ధ విమానాలు 'మేడ్ ఇన్ ఇండియా' ఇంజిన్లతో నింగిలోకి దూసుకెళ్లడమే లక్ష్యంగా ఈ ప్రయాణం సాగుతోంది. ఇది కేవలం ఒక ఇంజిన్ తయారీ మాత్రమే కాదు, ప్రపంచ రక్షణ పటంలో భారత్ ఒక 'సూపర్ పవర్'గా ఎదిగేందుకు పడుతున్న బలమైన పునాది. మరిన్ని ఆసక్తికరమైన రక్షణ, సామాజిక రాజకీయ మరియు సాంకేతిక వార్తల కోసం చదవండి మన 'జన సమయం' పక్షపత్రిక

# ఖచ్చితమైన డేటా తోనే బీసీలకు న్యాయం..

**బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కె. రామాంజనేయులు గౌడ్**

మహబూబ్‌నగర్, జన సమయం విలేకరి: తెలంగాణలో జనగణలో ప్రక్రియలో భాగంగా సెల్ఫ్ ఎన్యూమరేషన్ విధానం ప్రజలకు కీలక అవకాశం అని పేర్కొన్నారు.. మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ. మే 11 వరకు ఉదయం 6 గంటల నుంచి రాత్రి 12 గంటల మధ్య అధికారిక వెబ్‌సైట్ https://se.census.gov.in/ ద్వారా తమ వివరాలు స్వయంగా నమోదు చేసుకునే అవకాశం ఉందన్నారు. ఈ డిజిటల్ వేదిక ద్వారా సులభంగా పారదర్శకంగా సమాచారం సమర్పించవచ్చని తెలిపారు. అయితే ఈ ప్రక్రియ కేవలం ఆన్ లైన్ కార్యక్రమంగా చూడకుండా. భవిష్యత్ విధానాల రూపకల్పనకు పునాది వేయగల కీలక దశగా గుర్తించాలని. రామాంజనేయులు గౌడ్ స్పష్టం చేశారు. సమాజంలోని బలహీనవర్గాలు. ముఖ్యంగా బీసీల సామాజిక ఆర్థిక విద్య స్థితిగతులను సరైన రీతిలో ప్రతిబింబించాలాంటే ప్రజలు స్వయంగా ముందుకు వచ్చి ఖచ్చితమైన సమాచారం నమోదు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఇదే సమయంలో డిజిటల్ అవగాహన లోపం గ్రామీణ ప్రాంతంలో ఇంటర్నెట్ సౌకర్యాల కొరత వంటి అంశాలు ఈ ప్రక్రియలో సవాలుగా మారే అవకాశం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే గ్రామస్థాయిలో సహాయక కేంద్రాలను ఏర్పాటు చేసి వాలెంటరర్స్ ల ద్వారా ప్రజలకు మార్గ నిర్దేశం చేయాలని వారు డిమాండ్ చేశారు.



సెల్ఫ్ ఎన్యూ మరేషన్ అనంతరం ఎన్యూ మరేటర్లు ఇంటికి వెళ్లి వివా రాలను ధ్రువికరించే విధానం పారదర్శకతకు సంకేతమని పేర్కొన్నా రామాంజనేయులు గౌడ్ . ఈ దశలో ఎలాంటి పొరపాట్లు చోటు చేసుకోకుండా ప్రత్యేక పర్యవేక్షణ అవసరమని సూచించారు ముఖ్యంగా కులగరణలో ఖచ్చితత్వం అత్యంత కీలకమని తప్పిదాలు జరిగితే భవిష్యత్తు సంక్షేమ పథకాల పంపిణీలో అన్యాయం జరిగే ప్రమాదం ఉందని హెచ్చరించారు. జనగణనకు సంబంధించిన సమాచారానికి హెల్ప్ లైన్ 1855 అందుబాటులో ఉంచడం సానుకూల పరిణామం అని అభినందించిన ఆయన అలాగే అధికారిక వెబ్సైట్లో మార్గదర్శకాలు అవసరమైన సూచనలు కూడా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రజలు సందేహాలు ఉన్నప్పుడల్లా. హెల్ప్ లైన్ లేదా వెబ్ సైట్ ను వినుయోగించాల ని సూచించారు. మొత్తానికి జనగణనలో ప్రజల చురుకైన భాగస్వామ్యమే సమగ్ర అభివృద్ధికి మార్గం సుగమం చేస్తుందని. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు బాధ్యతగా వినియోగించుకోవాలని. కె. రామాంజనేయులు గౌడ్ ప్రజలను కోరారు

# పసిఫిక్ సెగ.. భారత వాతావరణానికి సెగ

## "సూపర్ ఎల్-నినో"






ప్రకృతి వైపరీత్యాలలో 'ఎల్-నినో' (El-Nino) అనేది వాతావరణ శాస్త్రవేత్తలను సైతం కలవరపెట్టే ఒక వింత పరిణామం. అయితే, ఇది సాధారణ స్థాయిని దాటి "సూపర్ ఎల్-నినో"గా మారినప్పుడు దాని ప్రభావం ప్రళయసదృశ్యంగా ఉంటుంది. పసిఫిక్ మహాసముద్ర జలాలు అసాధారణంగా వేడెక్కడం వల్ల సంభవించే ఈ మార్పు, భూగోళంపై ఉన్న వాతావరణ సమతుల్యతను తలకిందులు చేస్తుంది. ప్రపంచంలోనే అతిపెద్ద వ్యవసాయ ఆధారిత దేశాల్లో ఒకటైన భారతదేశంపై దీని ప్రభావం ఎలా ఉంటుంది? మనం దీనిని ఎదుర్కోవడానికి ఎంతవరకు సిద్ధంగా ఉన్నాం? అనే అంశాలను విశ్లేషించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

రుతుపవనాలపై నీలి నీడలు

భారతదేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక అయిన 'నైరుతి రుతుపవనాలు' సూపర్ ఎల్-నినో ధాటికి బలహీనపడతాయి. పసిఫిక్ సముద్రంలో పెరిగే వేడి కారణంగా, గాలుల దిశ మారి భారతదేశానికి చేరాల్సిన తేమ ఆవిరైపోతుంది. ఫలితంగా:

- వర్షపాతంలో లోటు: దేశవ్యాప్తంగా వర్షాలు గణనీయంగా తగ్గుతాయి.
- కరువు కోరల్లో గ్రామాలు:లి సాగునీరు అందక పంటలు ఎండిపోవడం, పశుగ్రాసం కొరత ఏర్పడటం వంటి పరిస్థితులు గ్రామీణ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తాయి.

పెరుగుతున్న ఉష్ణోగ్రతలు - మండుతున్న భూమి

సూపర్ ఎల్-నినో కేవలం వర్షాలను తగ్గించడమే కాదు, ఉష్ణోగ్రతలను కూడా రికార్డు స్థాయికి తీసుకెళ్తుంది.

- హీట్‌వేవ్స్: వేసవి కాలంలో వడగాల్పుల తీవ్రత పెరిగి, జనజీవనం స్తంభిస్తుంది.
- ఆరోగ్య సమస్యలు: వడదెబ్బ, డీహైడ్రేషన్ వంటి సమస్యలతో పాటు ఉష్ణోగ్రతల హెచ్చుతగ్గుల వల్ల కొత్త

రకమైన వైరస్‌లు ప్రబలే అవకాశం ఉంది.

ఆర్థిక వ్యవస్థపై ప్రభావం

ఆహార ధాన్యాల దిగుబడి తగ్గడం వల్ల మార్కెట్‌లో ధరలు ఆకాశాన్ని అంటుతాయి. ముఖ్యంగా వరి, గోధుమల సాగు తగ్గితే అది ద్రవ్యోల్బణానికి దారితీస్తుంది. మరోవైపు, జలాశయాల్లో నీటి మట్టం తగ్గడం వల్ల జల విద్యుత్ (Hydro-power) ఉత్పత్తి కుంటుపడి, పారిశ్రామిక రంగానికి విద్యుత్ కొరత ఏర్పడుతుంది. వెరసి, ఇది దేశ జీడిపి (GDP) వృద్ధిని మందగించేలా చేస్తుంది.

చరిత్ర నేర్పిన పాఠాలు

గత నాలుగు దశాబ్దాలలో మనం మూడు ప్రధాన సూపర్ ఎల్-నినో ఘటనలను చూశాం:

1. 1982-83: ఇది ప్రపంచవ్యాప్తంగా తీవ్ర నష్టాన్ని కలిగించినా, భారత్ కొంతవరకు తట్టుకోగలిగింది.

2. 1997-98: అత్యంత శక్తివంతమైనదిగా భావించినప్పటికీ, మన దేశంలో వర్షపాతం మరీ దారుణంగా పడిపోలేదు.

3. 2015-16: దీని ప్రభావం భారత్‌పై స్పష్టంగా కనిపించింది. మహారాష్ట్రలోని మరాఠ్వాడా, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో దశాబ్ద కాలంలోనే కనివినీ ఎరుగని కరువును చూశాం.

సవాళ్లు - పరిష్కార మార్గాలు

ప్రకృతిని మనం శాసించలేము, కానీ ముందస్తు జాగ్రత్తలతో ప్రాణ, ఆస్తి నష్టాలను తగ్గించవచ్చు:

నీటి సంరక్షణ: ప్రతి నీటి బొట్టును భద్రపరుచుకోవడం (Rainwater Harvesting) తప్పనిసరి చేయాలి.

ఆధునిక వ్యవసాయం: తక్కువ నీటిని వినియోగించే డ్రిప్ ఇరిగేషన్ పద్ధతులను మరియు కరువును తట్టుకునే 'హైబ్రిడ్' విత్తనాలను ప్రోత్సహించాలి.

శాస్త్ర సాంకేతికత: వాతావరణ శాఖ (IMD) అందించే ముందస్తు హెచ్చరికలను రైతులకు అర్థమయ్యేలా చేరవేయడంలో ప్రభుత్వాలు క్రియాశీలక పాత్ర పోషించాలి.

సూపర్ ఎల్-నినో అనేది కేవలం ఒక వాతావరణ మార్పు మాత్రమే కాదు, అది మన సహనానికి ప్రకృతి పెట్టే పరీక్ష. పర్యావరణ పరిరక్షణను విస్మరించడం వల్లనే ఇటువంటి అసాధారణ మార్పులు సంభవిస్తున్నాయని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా మనం ప్రకృతి పట్ల బాధ్యతగా ఉంటూ, సమర్థవంతమైన ప్రణాళికలతో ముందుకు సాగితేనే ఇటువంటి సవాళ్లను ధైర్యంగా ఎదుర్కోగలం.

**Advertisment Tariff**

| | | |
|---|---|---|
| కలర్ ఫుల్ పేజీ (బ్యాక్) | : | రూ.40,000/- |
| కలర్ ఆఫ్ పేజీ (బ్యాక్) | : | రూ.20,000/- |
| కలర్ క్వాటర్ పేజీ (బ్యాక్) | : | రూ. 10,000/- |
| బ్లాక్ & వైట్ | | |
| ఫుల్ పేజీ | : | రూ.25,000/- |
| ఆఫ్ పేజీ | : | రూ. 15,000/- |
| క్వాటర్ పేజీ (బ్యాక్) | : | రూ. 7,000/- |

**Cell : 9381205266**

**చదవండి ! చదివించండి !!**

**తెలంగాణ వ్యాప్తంగా మీ ముందుకు వస్తున్న**

**జన సమయం పక్షపత్రికకు**

**వార్తలు,కథలు పంపండి**

**మీ ఎడిటర్**

email:janasamayam@gmail.com

# మహిళా బిల్లు ముసుగులో..: నిప్పులు చెరిగిన ప్రియాంక



లోక్‌సభలో 131వ రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోయిన అనంతరం అనూహ్య పరిణామాలు చోటు చేసుకుంటోన్నాయి. ఏపీ మినహా ఇతర దక్షిణాది రాష్ట్రాలన్నీ తీవ్రంగా ప్రతిఘటించిన ఈ డిలిమిటేషన్ బిల్లుపై సభలో అధికార పక్షానికి చుక్కెదురైంది. బిల్లు ఆమోదం పొందడానికి అవసరమైన మూడింట రెండొంతుల మెజారిటీ లభించకపోవడంతో ఇది వీగిపోయింది. దీంతో విపక్షాల్లో హర్షాతిరేకాలు వ్యక్తమౌతోన్నాయి. బీజేపీయేతర పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో జోష్ కనిపిస్తోంది. ఈ బిల్లు వీగిపోవడాన్ని స్వాగతించారు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా. కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఇది ప్రజాస్వామ్యాన్ని బలహీనపరిచేందుకు కేంద్రం పన్నిన కుట్ర అని ఆమె ఆరోపించారు. బిల్లు పరాజయాన్ని రాజ్యాంగానికి, దేశానికి దక్కిన అతి గొప్ప విజయంగా ఆమె అభివర్ణించారు. ఆమె దేశరాజధానిలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాజ్యాంగ సవరణ బిల్లు ద్వారా కేంద్రం శాశ్వతంగా అధికారంలో కొనసాగాలని, దేశంలో ప్రజాస్వామ్యాన్ని బలహీనపరచాలని చూస్తోందని విమర్శించారు. సమాఖ్య స్ఫూర్తిని మార్చడానికి, ప్రజాస్వామ్యాన్ని బలహీనపరచడానికి కేంద్ర ప్రభుత్వం చేసిన ఓ భారీ కుట్ర పరాజయం పాలైందని పేర్కొన్నారు. ఇది రాజ్యాంగానికి, ప్రతిపక్షాల ఐక్యతకు దక్కిన గెలుపు అని, అధికార పార్టీ నాయకుల ముఖాల్లో ఇది స్పష్టంగా కనిపించిందని అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు ముసుగులో దీర్ఘకాలం పాటు అధికారంలో ఉండటానికి బీజేపీ పన్నిన కుట్ర అని ప్రియాంక గాంధీ ధ్వజమెత్తారు. మహిళలను ఉపయోగించుకుని శాశ్వతంగా పాలిద్దామని బీజేపీ ప్రణాళిక వేసిందని ఆరోపించారు. బిల్లు ఆమోదం పొందితే తాము గెలిచామని, ఒకవేళ ఆమోదం పొందకపోతే ఇతర పార్టీలను మహిళా వ్యతిరేకులుగా ముద్ర వేసి తమను తాము రక్షకులుగా ప్రకటించుకోవచ్చని వారు భావించారని ఎద్దేవా చేశారు. బిల్లు వీగిపోయిన సందర్భం.. కేంద్రానికి బ్లాక్ డే గా అభివర్ణించారు ప్రియాంక. అంచనాలకు అందని విధంగా షాక్ తగిలిందని చురకలు అంటించారు. ఇండియా కూటమి 2023 నాటి మహిళా రిజర్వేషన్ చట్టానికి పూర్తి మద్దతును ఇస్తుందని ప్రకటించారు. 2029 నాటికి దానిని తప్పక అమలు చేయాలని, కేంద్రం ఎలాంటి మార్పులు చేసినా అంగీకరిస్తామని తేల్చి చెప్పారు. దేశంలో పెరుగుతున్న ధరల సమస్యలను ఆమె బలంగా లేవనెత్తారు. ప్రజలు అనేక సమస్యలతో బాధపడుతున్నారని, వంటగ్యాస్, నిత్యావసర సరుకుల ధరలన్నీ అనూహ్యంగా పెరిగిపోయాయని ప్రియాంక ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఆర్థిక భారం పూర్తిగా మహిళల భుజాలపై పడుతోందని, దీన్ని నివారించడానికి ముందుకు రాని కేంద్రం రిజర్వేషన్ పేరుతో డ్రామాలకు తెరతీసిందని మండిపడ్డారు. బీజేపీ మహిళా మోర్చా ఎన్ని డ్రామాలు అయినా ఆడవచ్చని సెటైర్లు వేశారు. దేశం ఇప్పుడు మేల్కొందని, మహిళలు కేంద్ర ప్రభుత్వాన్ని ఏ మాత్రం నమ్మలేరని నిప్పులు చెరిగారు.

# తెలంగాణ కొత్త డీజీపీగా సీవీ ఆనంద్

హైద్రాబాద్, జనసమయం ప్రతినిధి

తెలంగాణ కొత్త డీజీపీగా సీవీ ఆనంద్ నియామకం అయ్యారు. దీనికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు కూడా జారీ చేసింది. ప్రస్తుత డీజీపీ శివధర్ రెడ్డి ఎల్లుండి పదవీ విరమణ చేయగా.. ఆ తర్వాత సీవీ ఆనంద్ పదవీ బాధ్యతలు చేపట్టనున్నారు. ఇక 1991 బ్యాచ్ ఐపీఎస్ అధికారి అయిన సీవీ ఆనంద్ ఇప్పటివరకు పలు హోదాల్లో పనిచేశారు.అంతా అనుకున్నట్లుగానే తెలంగాణ డీజీపీ పదవి సీవీ ఆనంద్‌కు దక్కింది. తెలంగాణ తదుపరి డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ)గా సీవీ ఆనంద్‌ను నియమిస్తూ.. రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. ఈ నెలాఖరున ప్రస్తుత డీజీపీ శివధర్‌రెడ్డి ఉద్యోగ విరమణ చేయనుండగా ఆ తర్వాత ఆ స్థానంలోకి ఎవరు వస్తారా.. రాష్ట్ర ప్రభుత్వం ఎవరిని కొత్త డీజీపీగా నియమిస్తుంది అనేది గత కొన్ని రోజులుగా తీవ్ర చర్చనీయాంశంగా మారగా.. తాజాగా ఆ ఉత్కంఠకు తెరపడింది. కొత్త పోలీస్ బాస్‌గా సీవీ ఆనంద్‌ను రేవంత్ రెడ్డి ప్రభుత్వం నియమించింది. ఈ క్రమంలోనే తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు.. కొత్త డీజీపీగా సీవీ ఆనంద్‌ను నియమిస్తున్నట్లు అధికారికంగా ఉత్తర్వులు జారీ చేశారు. 1991 బ్యాచ్ ఐపీఎస్ అధికారి అయిన సీవీ ఆనంద్ .. సీనియారిటీ పరంగా చూస్తే.. డీజీపీ జాబితాలో ముందు వరుసలో ఉన్నారు. ప్రస్తుతం హోంశాఖ కార్యదర్శి బాధ్యతలు నిర్వహిస్తున్న సీవీ ఆనంద్‌కు క్షేత్రస్థాయిలో సుదీర్ఘ కాలంగా పనిచేసిన అనుభవం ఉంది. మరీ ముఖ్యంగా



రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ నిర్వహణలో సీవీ ఆనంద్‌కు ఉన్న పట్టు, ఆయన ఇమేజ్‌ను సహా అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకున్న ప్రభుత్వం ఆయనకు డీజీపీ బాధ్యతలు కట్టబెట్టింది. గతంలో హైదరాబాద్ సీపీగా, ఏసీబీ డైరెక్టర్‌గా సీవీ ఆనంద్ ఎన్నో విజయాలు అందుకున్నారు. సీవీ ఆనంద్ పనితీరుపై సంతృప్తిగా ఉన్న రాష్ట్ర ప్రభుత్వం.. రాష్ట్ర శాంతి భద్రతల బాధ్యతలను అప్పగించడం ద్వారా పోలీస్ శాఖలో మరింత క్రమశిక్షణను పెంచవచ్చని ప్రభుత్వం భావిస్తోంది.

ప్రస్తుతం డీజీపీగా ఉన్న శివధర్ రెడ్డి త్వరలోనే పదవీ విరమణ పొందనున్నారు. ఈ నెలాఖరున డీజీపీ శివధర్ రెడ్డికి ఘనంగా వీడ్కోలు చెప్పేందుకు ఇప్పటికే తెలంగాణ పోలీస్ శాఖ సన్నాహాలు పూర్తి చేస్తోంది. ఈనెల 30వ తేదీన డీజీపీగా శివధర్ రెడ్డి ఉద్యోగ విరమణ చేయనున్నారు. ఆ తర్వాతి రోజే అంటే మే 1వ తేదీన కొత్త డీజీపీగా సీవీ ఆనంద్ బాధ్యతలు తీసుకోనున్నారు.

# ఘనంగా మహబూబ్‌నగర్‌లో ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ప్రారంభం

## ముఖ్యఅతిథిగా మంత్రి జూపల్లి, జెడి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు



మహబూబ్ నగర్: బైపాస్ లో ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ నూతన బ్రాంచ్ ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు హాజరయ్యారు. ప్రత్యేక అతిథులుగా మాజీ సీబీఐ జేడీ వి.వి. లక్ష్మీనారాయణ, మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఉబేదుల్లా కోత్వాల్, సయ్యద్ ఇబ్రహీం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో నాణ్యమైన విద్య ఎంతో కీలకమని తెలిపారు. ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ వంటి విద్యాసంస్థలు గ్రామీణ ప్రాంత విద్యార్థులకు మెరుగైన అవకాశాలు కల్పిస్తున్నాయని అభినందించారు. మాజీ సీబీఐ జేడీ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణతో పాటు విలువలతో కూడిన విద్యను అభ్యసించాలని సూచించారు. విద్య ద్వారానే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. ఉబేదుల్లా కోత్వాల్ మాట్లాడుతూ.. విద్యార్థులకు మంచి విద్యతోపాటు క్రమశిక్షణ విలువలు నేర్పియాలని తెలియజేశారు. సయ్యద్ ఇబ్రహీం మాట్లాడుతూ.. మహబూబ్ నగర్ ప్రాంతంలో ఈ విద్యాసంస్థ ప్రారంభం కావడం స్థానిక విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేయర్ మమత శ్రీనివాస్, కార్పొరేటర్లు ఎ. రామస్వామి, ఎ. నరసింహులు, ఉమర్ కోత్వాల్, పూజిత, మాజీ మున్సిపల్ చైర్మన్ కె. నరసింహులు, పాఠశాల యాజమాన్యం మొహమ్మద్ యూనుస్, విక్రం రానా, విద్యార్థులు, తల్లిదండ్రులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం అతిథులను ఘనంగా సన్మానించారు.

# తెలంగాణలో మళ్లీ ఎన్నికలు... మోగనున్న నగారా ??

తెలంగాణలో జిల్లా ప్రజాపరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాలు (జడ్పీటీసీ), మండల ప్రజాపరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాల (ఎంపీటీసీ) ఎన్నికలకు రంగం సిద్ధమైంది. ఈ మేరకు ఓటర్ల జాబితాలను సిద్ధం చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) ఉత్తర్వులు జారీ చేసింది.



ప్రస్తుత పరిస్థితులు అనుకూలిస్తే మే నెలలో ఈ ఎన్నికలు జరిగే అవకాశముందని భావిస్తున్నారు. దీంతో మరోమారు రాష్ట్రంలో ఎన్నికల నగారా మోగనుందని చర్చ నడుస్తుంది.

ఈ ఎన్నికలను రెండు దశల్లో నిర్వహణకు గత సెప్టెంబరు 29న నోటిఫికేషన్ విడుదల చేయగా, నామినేషన్లు కూడా మొదలయ్యాయి. అయితే, బీసీ రిజర్వేషన్లపై పిటిషన్ విచారణ కారణంగా రాష్ట్ర హైకోర్టు అక్టోబరు 9న ఇచ్చిన ఆదేశాల మేరకు ఈ ప్రక్రియ నిలిచిపోయింది. ఆ తర్వాత హైకోర్టు అనుమతితో గ్రామ పంచాయతీలు, పురపాలక సంఘాలకు ఎన్నికలను విజయవంతంగా నిర్వహించారు. రిజర్వేషన్ల విధానం ప్రకటించిన అనంతరం, హైకోర్టు అనుమతితో మే నెలలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు సమాచారం. సమాచారం ఆధారంగా ఎంపీటీసీ, జడ్పీటీసీ పరిధిలోని గ్రామ పంచాయతీలు, పోలింగ్ స్టేషన్ల వారీగా కొత్త జాబితాలు రూపొందించాలి. జిల్లా పంచాయతీ అధికారి ధ్రువీకరించాక, 'సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్' (సీజీజీ) యూజర్ మాన్యువల్ ప్రకారం పోలింగ్ కేంద్రాలకు ఈ జాబితాలను అనుసంధానించాలని ఎస్ఈసీ పేర్కొంది. అయితే డేటాలో ఏవైనా వ్యత్యాసాలుంటే ఆమోదం అనంతరం గ్రామాల వారీగా ముసాయిదా జాబితాలు విడుదలవుతాయి. అభ్యంతరాలు స్వీకరించాక తుది జాబితా ప్రకటన, తదుపరి పోలింగ్ కేంద్రాలు, బ్యాలెట్ బాక్స్‌లు, ఇతర ఏర్పాట్లు చేపడతారు. ఇక చివరిసారిగా 2019 మే 6, 10, 14 తేదీల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు జరిగాయి. ఫలితాలు ప్రకటించాక జూన్‌లో ఎంపీపీ, జడ్పీ చైర్‌పర్సన్‌లను ఎన్నుకున్నారు. గత ఏడాది జూన్‌తో వారి పదవీకాలం ముగియడంతో, అప్పటి నుండి ఆయా స్థానాల్లో ప్రత్యేకాధికారుల పాలన కొనసాగుతోంది.

మరోవైపు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ ఇప్పటికే 566 జడ్పీటీసీ స్థానాలు (అదే సంఖ్యలో ఎంపీపీలు), 5,773 ఎంపీటీసీ స్థానాల జాబితాను రూపొందించి ఎస్ఈసీకి సమర్పించింది. ఈ స్థానాలను ఖరారు చేసినట్లు అధికారులు వెల్లడించారు. మేడ్చల్–మల్కాజిగిరిని అర్బన్ జిల్లాగా మార్చడంతో, అది జిల్లా పరిషత్‌ల జాబితా నుండి తొలగించబడింది. ప్రస్తుతం రాష్ట్రంలో 31 జిల్లా పరిషత్‌లు ఉన్నాయి. 2019 తర్వాత అనేక గ్రామ పంచాయతీలు పురపాలికలు, నగరపాలికల్లో విలీనం కావడంతో గ్రామాల సంఖ్య తగ్గింది. గ్రామాల సంఖ్య తగ్గుదల కారణంగా మొత్తం 44 ఎంపీటీసీలు, నాలుగు జడ్పీటీసీలు, నాలుగు ఎంపీపీ స్థానాలు తగ్గిపోయాయని సమాచారం.

# మీడియా రంగంలో మహిళలు రాణించాలి

## -వచ్చే అవకాశాలను అందిపుచ్చుకోవాలి
## -పాత్రికేయ వృత్తిలో విలువలకు ప్రాధాన్యం ఇవ్వాలి
## -టీడబ్ల్యూజేఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు మామిడి సోమయ్య





హైదరాబాద్, మీడియా రంగంలో మహిళలకు మంచి అవకాశాలున్నాయని, అవకాశాలను సద్వినియోగం చేసుకొని పాత్రికేయ వృత్తిలో రాణించాలని సీనియర్ పాత్రికేయులు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) వ్యవస్థాపక అధ్యక్షుడు మామిడి సోమయ్య అన్నారు. శుక్రవారం హైదరాబాద్ వనస్థలిపురంలోని ఫెడరేషన్ రాష్ట్ర కార్యాలయంలో మహిళా జర్నలిస్ట యాదమ్మ నేతృత్వంలో వెలువడుతున్న "జన సమయం" పక్ష పత్రికను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ, ఒకప్పుడు ప్రింట్ పత్రికలకే పరిమితమైన మీడియా రంగం ఇప్పుడు ఎలక్ట్రానిక్ రంగంతో విస్తరించి సమాచారం వేగవంతమైందని తెలిపారు. ఎలక్ట్రానిక్ మీడియా రంగంలో వచ్చిన టీవీ, సోషల్ మీడియా, యూట్యూబ్, డిజిటల్ మీడియా వల్ల పత్రిక రంగం ప్రజాదరణ కోల్పోకుండా పరిరక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. పాత్రికేయ వృత్తిలో విలువలకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. పత్రికా రంగంలో మహిళా జర్నలిస్టు ధైర్యం చేసి పక్ష పత్రిక నిర్వహించేందుకు ముందుకు రావడం అభినందనీయమని ఆయన అన్నారు. ప్రజలకు ఉపయోగపడే మంచి వార్తలు, వార్తా కథనాలతో పత్రికను క్రమం తప్పకుండా తీసుకువచ్చి ప్రజాధరణ పొందేటట్లు కృషి చేయాలని మామిడి సోమయ్య కోరారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర కో-కన్వీనర్ బండి విజయ్ కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అశోక్ గౌడ్, పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

### పిల్లలమఱ్ఱి బాలోత్సవ్ ఆధ్వర్యంలో

# మే 2నుండి 22 వరకు ఉచిత డాన్స్ , చిత్రలేఖన శిక్షణ కార్యక్రమం

## మీడియాకు వెల్లడించిన బాలోత్సవ్ నిర్వాహకులు డాక్టర్ ప్రతిభ, బెక్కెం జనార్ధన్



మహబూబ్‌నగర్, వేసవి సెలవులను సార్ధకం చేసుకునేలా విద్యార్థుల్లోని సృజనాత్మకతను పెంపొందించేందుకు పిల్లలమఱ్ఱి బాలోత్సవ్ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. మే 2 నుంచి 22వ తేదీ వరకు మహబూబ్‌నగర్ పట్టణంలోని రెయిన్బో స్కూల్, క్రిస్టియన్ కాలనీలో ఈ కార్యక్రమాలు జరగనున్నట్లు నిర్వాహకులు డాక్టర్ ప్రతిభ, బెక్కెం జనార్ధన్ మీడియాకు వెల్లడించారు. ప్రతిరోజూ ఉదయం 8 గంటల నుంచి 10 గంటల వరకు తరగతులు నిర్వహించబడతాయని తెలిపారు. 8 సంవత్సరాల పైబడిన బాల బాలికలకు 20 రోజులపాటు డాన్స్ (వెస్ట్రన్, క్లాసిక్) మరియు చిత్రలేఖనంలో శిక్షణ అందించనున్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడం, సృజనాత్మక ఆలోచనలను ప్రోత్సహించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని చెప్పారు. చిత్రలేఖనానికి అవసరమైన సామగ్రిని నిర్వాహకులే అందిస్తారని, శిక్షణ అనంతరం పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు కూడా ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. ప్రతి విద్యార్థికి రిజిస్ట్రేషన్ ఫీజుగా కేవలం రూ. 100 మాత్రమే నిర్ణయించామని వెల్లడించారు. బాలోత్సవ్ కమిటీ అధ్యక్షుడు బెక్కెం జనార్ధన్ మాట్లాడుతూ, పిల్లలు మొబైల్ ఫోన్లు, సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉండి సృజనాత్మక కార్యక్రమాల వైపు మళ్లేందుకు ఈ శిక్షణ ఉపయుక్తమవుతుందని పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను తప్పనిసరిగా ఈ కార్యక్రమానికి పంపించాలని పిలుపునిచ్చారు. శిక్షణలో పాల్గొనదలచిన వారు ముందస్తుగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, వివరాలకు 93983 05993 నంబరును సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో బాలోత్సవ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# మీ జేబుకు చిల్లు పడకుండా, ప్రాణం నిలబెట్టే దేవాలయం-బీబీనగర్ ఎయిమ్స్




'అమ్మా, ఆపరేషన్‌కు 5 లక్షలు కావాలి" అనే మాట ఇక వినబడదు. ఎందుకంటే మన బీబీనగర్ లో తెలంగాణ లో ఎయిమ్స్ ఉంది. ఒక పేద తండ్రి కూతురి పెళ్లి కోసం దాచిన డబ్బు, ఒక తల్లి కొడుకు చదువు కోసం కూడబెట్టిన సొమ్ము ఒక్క జబ్బు పేరు చెప్పి కార్పొరేట్ హాస్పిటల్ లాగేసుకుంటుంది. ఇక ఆ బాధలు వద్దు. హైదరాబాద్ – యదాద్రి మధ్య, 200 ఎకరాల పచ్చని ప్రాంగణంలో, కేంద్ర ప్రభుత్వం రూ. 2000 కోట్లతో కట్టించిన మన ఎయిమ్స్ మనందరి కోసం ఎదురుచూస్తోంది. మీరు ఎందుకు వెంటనే వెళ్లాలి ఇది చదవండి, మీ కళ్ళు మీరే నమ్మరు. 1. డాక్టర్ ఫీజు ఎంత అంటే–ఒక్క టీ ఖరీదు కూడా కాదు: కేవలం 10/– అవును సార్, కేవలం పది రూపాయలు. ఆ ఒక్క టికెట్‌తో మీరు జనరల్ ఫిజీషియన్ దగ్గర, కీళ్ల డాక్టర్ దగ్గర, కంటి డాక్టర్ దగ్గర, జుబీ డాక్టర్ దగ్గర, పంటి డాక్టర్ దగ్గర, చర్మవ్యాధుల డాక్టర్ దగ్గర– అందరి దగ్గరా చూపించుకోవచ్చు. బయట ఒక స్పెషలిస్ట్ ఫీజు 500 నుండి 1500. ఇక్కడ మాత్రం 10. ఆలోచించండి, మీ 490 రూపాయలు మిగిలినట్టే. 2. బయట రూ.10,000 అయ్యే టెస్టులు ఇక్కడ రూ.600 లోపే మీరు షాక్ అవుతారు, కానీ ఇది నిజం. కార్పొరేట్ హాస్పిటల్ బిల్లు చూసి గుండె ఆగిపోయే పరిస్థితి ఇక్కడ ఉండదు. మీకు బయట అయ్యే ఖరు ఎయిమ్స్‌లో అయ్యే ఖర్చు మీకు మిగిలేది కంప్లీట్ బ్లడ్ టెస్ట్: రూ.800 రూ.135 రూ.665 లివర్ & కిడ్నీ టెస్ట్: రూ.2000 రూ.225+రూ.225 రూ.1550 ఇసిజి + చెస్ట్ ×–రే రూ.700రూ.50+ రూ.60రూ.590 థైరాయిడ్ టెస్ట్: రూ. 900, రూ.200 రూ.700 మామ్మోగ్రఫీ: రూ.4000 రూ.630రూ. 3370 ఒక్కరోజులో6000 కు పైగా ఆదా. ఆ డబ్బుతో మీ పిల్లలకు ఒక నెల సరుకులు వస్తాయి సార్. 3. ఇది హాస్పిటల్ కాదు, ఫైవ్ స్టార్ హోటల్లాగావుంటుంది. 200 ఎకరాల్లో పచ్చదనం మధ్య ఉన్న హాస్పిటల్. గాలి, వెలుతురు, పరిశుభ్రత. బాత్‌రూమ్ నుండి బెడ్ వరకు అద్దంలా మెరుస్తూ ఉంటుంది. క్యాంటీన్‌లో వేడి వేడి అన్నం, కూర, పప్పు, పెరుగు అన్నీ

కలిపి కేవలం 75. బయట హోటల్లో ఒక ప్లేట్ మీల్స్ కూడా రాదు ఈ రేటుకి.

4. వెళ్లడం చాలా ఈజీ – జేబుకు భారం కాదులి(స్రిలు ఫ్రీ.బస్సు పురుషులు Uppal to -బీబీనగర్, 50.00 వరంగల్ బస్ స్టాండ్ నుండి హైదరాబాద్ డైరెక్ట్ బస్సులు బీబీనగర్ ఎయిమ్స్ 150.00 ఉదయం 7గంటలకు వెళ్తే, టెస్టులతో సహా అన్నీ అయిపోయి మధ్యాహ్నం 2 గంటలకు ఇంటికి వచ్చేస్తారు. ఆఫీసుకు సెలవు పెట్టాల్సిన పని లేదు. 750 బెడ్స్. 250 ఎమర్జెన్సీ బెడ్స్ 1000 మంది డాక్టర్లు – మీ కోసమేలి మనలాంటి సామాన్యులకు వైద్యం అందాలని 24 గంటలు అంకితభావంతో పనిచేస్తున్నారు.

దేశం లో నుండి ఎక్కడ నుంచి వచ్చినా సరే, ఆధార్ కార్డు ఉంటే చాలు. తెలుగులోనే మాట్లాడతారు, ప్రేమగా ట్రీట్‌మెంట్ ఇస్తారు. ఇంకా ఆలోచిస్తున్నారా?

మీ పక్కింటి వాళ్లు, మీ బంధువులు, మీతో పనిచేసే తోటి వర్కర్స్ – ఎవరైనా జబ్బుతో బాధపడుతున్నారా? లక్షలకు లక్షలు అప్పు చేస్తున్నారా? వెంటనే ఈ మాట చెప్పండి: "ఒక్కసారి బీబీనగర్ ఎయిమ్స్ కి వెళ్లిరాశిడి ."

మీరు ఫార్వర్డ్ చేసే ఈ ఒక్క మెసేజ్ ఒక కుటుంబాన్ని అప్పుల ఊబి నుండి బయటకు లాగవచ్చు. ఒక తల్లి కన్నీళ్లు తుడవవచ్చు. ఒక నాన్న గుండె ధైర్యం నింపవచ్చు. ఇది కేంద్ర ప్రభుత్వ హాస్పిటల్ అని చులకన చేయకండి. ఇది మన ఆస్తి. మన కోసం కట్టిన ప్రపంచ స్థాయి హాస్పిటల్. దీన్ని పూర్తిగా వాడుకుందాం. అడ్రస్: ఎయిమ్స్ హాస్పిటల్, బీబీనగర్ హైదరాబాద్ (200 Acres) ఓపీ టైమ్: ఉదయం 9 నుండి. టికెట్ 10. aimsbibinager.edu.in online booking fecility 08685293300, 08685295050

# వరి ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా

మహబూబ్‌నగర్, జనసమయం ప్రతినిధి:

జిల్లాలో వరి ధాన్యం కొనుగోలుని వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలో అధికారులతో వరిధాన్యం కొనుగోలు సమీక్ష సమావేశం ఆమె మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 174 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. వాటిలో 83 ఐకేపీ కేంద్రాలు, 87 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల కేంద్రాలు, 4 మెప్మా (వీజూహీూ) ఆధ్వర్యంలో ఏర్పాటు కానున్నట్లు తెలిపారు. 80 కొనుగోలు కేంద్రాలు ప్రారంభం అయ్యాయని అధికారులు వివరించారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు , వ్యవసాయ అధికారులు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రాల్లో రైతులకు కావలసిన అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసి వరి ధాన్యం కొనుగోలును వేగవంతం



చేయాలని కలెక్టర్ ఆదేశించారు. వరి ధాన్యాన్ని తూర్పారపట్టి, శుభ్రపరిచిన నిర్ణీత తేమ శాతం తో నాణ్యత ప్రమాణాల తో ధాన్యం తీసుకువచ్చేలా వ్యవసాయ అధికారులు అవగాహన కలిగించాలని సూచించారు. అలాగే, వ్యవసాయ అధికారులు రైతులకు తేమ శాతం చూసి సీరియల్ ప్రకారం టోకెన్లు జారీ చేయాలని,సెంటర్ ఇంచార్జి లు ఏ.ఈ.ఓ లు నిర్ధారించిన తేమ శాతం ఉన్న ధాన్యం కొనుగోలు చేయాలని అన్నారు. ధాన్యం రవాణా కు లారీ కాంట్రాక్టర్ లు సరిపడా లారీలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రెవెన్యూ కలెక్టర్ జె ఎల్ బి హరిప్రియ, డి.ఆర్.డి.ఓ నర్సింహులు, జిల్లా పౌర సరవరాల అధికారి గంప శ్రీనివాస్,జిల్లా పౌర సరవరాల సంస్థ డి.ఎం. రవి నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# మళ్ళీ పుట్టిన టిఆర్ఎస్




**డా॥ బండివిజయ్ కుమార్**

హైద్రాబాద్

కల్వకుంట్ల కవిత అన్నంత పని చేశారు. తన పార్టీ పేరును టీఆర్ఎస్‌గా ప్రకటించారు. అయితే తెలంగాణ రాష్ట్ర సమితిగా ప్రకటించడానికి సాంకేతిక ఇబ్బందులు రావడంతో..తెలంగాణ రాష్ట్ర సేనగా ప్రకటించారు. మేడ్చల్ లో నిర్వహించిన ఆవిర్భావ బహిరంగసభలో కవిత తన పార్టీ పేరును ప్రకటించారు. ముహుర్తం ప్రకారం ఉదయమే తన పార్టీ ప్రకటన చేశారు. ఆవిర్భావసభకు రాష్ట్ర వ్యాప్తంగా జన సమీకరణ చేశారు. కన్వెన్షన్ సెంటర్ లో నిర్వహించినా .. .దాదాపుగా యాభై వేల మంది హాజరయ్యారు. పార్టీ జెండా కూడా ఆవిష్కరించారు. పార్టీ పేరును తెలంగాణ రాష్ట్ర సేనగా ప్రకటించడం వెనుక కవిత వ్యూహాత్మక ఆలోచన కనిపిస్తోంది. మహారాష్ట్రలో శివసేన ఏ విధంగానైతే ప్రాంతీయ అస్తిత్వం కోసం తీవ్రస్థాయిలో పోరాడుతుందో, అదే తరహాలో తెలంగాణ ప్రయోజనాల కోసం రాజీలేని పోరాటం చేస్తామనే సంకేతాన్ని ఆమె పంపారు. కేవలం రాజకీయ పార్టీగానే కాకుండా, తెలంగాణ హక్కులను కాపాడే ఒక రక్షణ కవచంలా ఈ పార్టీ పనిచేస్తుందని ఆమె స్పష్టం చేశారు. బీఆర్ఎస్ జాతీయ పార్టీగా మారిపోయిన తరుణంలో, తెలంగాణ గుండె చప్పుడు వినిపించే అసలైన ప్రాంతీయ పార్టీ ఇదే అని ఆమె భావన ముహూర్తం ప్రకారం పార్టీ ప్రకటన , జెండా ఆవిష్కరణ పూర్తి చేశారు. కన్వెన్షన్ సెంటర్ వేదికగా జరిగినప్పటికీ, పరిసర ప్రాంతాలన్నీ జనసందోహంతో కిక్కిరిసిపోయాయి. సిరిసిల్ల, గజ్వేల్, సిద్ధిపేట వంటి ప్రాంతాల నుండి కవిత మద్దతుదారులు తరలి వచ్చారు. రాబోయే ఎన్నికల్లో కొత్త తరం నాయకత్వానికి, ముఖ్యంగా మహిళలకు ప్రాధాన్యత ఇస్తామని ప్రకటించారు. తెలంగాణ రాష్ట్ర సేన ఆవిర్భావంతో రాష్ట్రంలో ఇప్పుడు చతుర్ముఖ పోటీ ప్రారంభమవుతుంది.

# మళ్ళీ పుట్టిన టిఆర్ఎస్








# మహిళల రిజర్వేషన్ బిల్లులపై సందేహాలూ, సమాధానాలు.. ఆ 3 కీలక బిల్లులు ఏమిటి?



2026 ఏప్రిల్ 16న లోక్‌సభలో మహిళల రిజర్వేషన్ అమలుకు మూడు కీలక బిల్లులు ప్రవేశపెట్టారు. ఇవి నారీ శక్తి వందన అధినియం ఆలస్యాన్ని తొలగించి 2029 ఎన్నికల్లోనే 33% మహిళల కోటా ఇవ్వాలనే లక్ష్యంతో ఉన్నవి. డీలిమిటేషన్, సీట్లు పెంచడం, యూనియన్ టెరిటరీల అమలుకి సంబంధించిన అంశాలపై ప్రభుత్వం ఇచ్చిన అన్ని వివరాలు ఇక్కడ ఉన్నాయి. ప్రజలకు నేరుగా ఎలా ఉపయోగపడతాయో సరళంగా తెలుసుకోండి. హైదరాబాద్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఇది చాలా ముఖ్యమైన అంశం. ఏప్రిల్ 16, 2026న కేంద్ర ప్రభుత్వం లోక్‌సభలో 3 బిల్లులు ప్రవేశపెట్టింది. ఇవి మహిళలకు 33 శాతం రిజర్వేషన్ ఇవ్వడానికి రూపొందించినవి. ఇవి నారీ శక్తి వందన అధినియం (2023)లోని ఆలస్యాన్ని తొలగించి, 2029 ఎన్నికల నుంచే అమలు చేయాలనే లక్ష్యంతో ఉన్నవి. డీలిమిటేషన్ బిల్లు, రాజ్యాంగ 131వ సవరణ బిల్లు, యూనియన్ టెరిటరీల సవరణ బిల్లు.. ఇవి ఎందుకు తీసుకొచ్చారు? దీని వల్ల దక్షిణ రాష్ట్రాలు, చిన్న రాష్ట్రాలు ఎలా ప్రభావితం అవుతాయి? సాధారణ ప్రజలు, మహిళలు ఎలా లాభపడతారు? అన్ని సందేహాలకు సమాధానాలు ఇక్కడ ఉన్నాయి. ప్రభుత్వం అధికారికంగా ఇచ్చిన వివరాల ఆధారంగా ఈ ఖీూాలు సిద్ధం చేశాం. ఇప్పుడు ఈ మూడు బిల్లుల వెనుక ఉన్న కారణాలు, ప్రయోజనాలు, ప్రభావాలు సరళ తెలుగులో తెలుసుకోండి. ఇవి మీకు, మీ కుటుంబ స్త్రీలకు, రాజకీయాల్లో మహిళల ప్రాతినిధ్యం గురించి స్పష్టమైన అవగాహన ఇస్తాయి.

# దేశ చరిత్రలో ఇదొక కీలక ఘట్టం, మహిళా బిల్లును వ్యతిరేకిస్తే శిక్షను అనుభవిస్తారు- ప్రధాని మోదీ



- బిల్లుకు మద్దతిచ్చే పార్టీలకే రాజకీయ మనుగడ
- తమకు అన్యాయం చేసిన వారిని మహిళలు సమయం చూసి దెబ్బకొడతారు
- మహిళా రిజర్వేషన్ల బిల్లు ఎవరి పట్ల వివక్ష చూపదు
- దేశానికి మేలు చేసే విషయంలో సభ్యులంతా కలవాలి

మహిళా రిజర్వేషన్ బిల్లుపై ప్రధాని మోదీ లోక్ సభలో మాట్లాడారు. దేశ చరిత్రలో కొన్ని కీలక ఘట్టాలు ఉంటాయన్న ప్రధాని మోదీ.. మహిళా రిజర్వేషన్ల బిల్లు కూడా దేశ చరిత్రలో గొప్ప బిల్లు అని అన్నారు. దేశ చరిత్రలో ఇదొక కీలక ఘట్టం అన్నారు. దేశ పార్లమెంట్ చరిత్రలో ఈ రోజును మరిచిపోలేమని వ్యాఖ్యానించారు. ఈ చారిత్రక సమయంలో పాలుపంచుకోవటం నా అదృష్టం అన్నారు. దేశ రాజకీయాల్లో మహిళల పాత్ర కీలకం అన్నారు. మహిళలకు అవకాశాలు కల్పిస్తే దేశానికి సరికొత్త మార్గం చూపుతారని అన్నారు.

30ఏళ్ల ముందు ఆమోదం పొందాల్సిన బిల్లు.. ఇప్పుడు సభ ముందుకు వచ్చిందన్నారు. 30 ఏళ్లు ప్రయత్నాలు జరిగినా మహిళా రిజర్వేషన్లు సాకారం కాలేదన్నారు. వికసిత్ భారత్ అంటే రోడ్లు, రైళ్లు, మౌలిక సదుపాయాల కల్పన మాత్రమే కాదు.. మహిళల స్వావలంబన ఉంటేనే అది సంపూర్ణ వికసిత్ భారత్ అని



అన్నారు. ఈ బిల్లును తేవటంలో ఎలాంటి రాజకీయ దురుద్దేశం లేదన్నారు. ఇది రాజకీయ పార్టీల కోసం తెచ్చింది కాదని, ప్రజల కోసం తెచ్చిన బిల్లు అని మోదీ అన్నారు. 30 ఏళ్ల క్రితమే మహిళా బిల్లు తెచ్చామంటున్నారు.. మరి ఎవరికైనా మేలు జరిగిందా? అని ప్రధాని మోదీ ప్రశ్నించారు.

"తమకు అన్యాయం చేసిన వారిని మహిళలు సమయం చూసి దెబ్బకొడతారు. మహిళలు తమ హక్కుల కోసం 30ఏళ్లుగా గొంతు విప్పుతున్నారు. మహిళా రిజర్వేషన్ల బిల్లును దేశ ప్రజలంతా స్వాగతిస్తున్నారు. మహిళలకు నిర్ణయాధికారం ఉండాలనేది మా లక్ష్యం. మహిళా బిల్లుకు పార్టీలన్నీ ఏకగ్రీవంగా మద్దతివ్వాలి. బిల్లుకు మద్దతిచ్చే పార్టీలకే రాజకీయ మనుగడ. రిజర్వేషన్లు అనేవి మహిళల హక్కు. మహిళా రిజర్వేషన్ల బిల్లు ఎవరి పట్ల వివక్ష చూపదు. ఈ బిల్లుతో మోదీకి లాభం జరుగుతుందని కొందరు ప్రచారం చేస్తున్నారు. మహిళా రిజర్వేషన్ల బిల్లు క్రెడిట్ మాకు అవసరం లేదు. ఈ క్రెడిట్ అన్ని పార్టీలకు దక్కుతుంది. మహిళా రిజర్వేషన్ల బిల్లుపై అన్ని పార్టీల ఫోటోలు వేసుకోండి.

బిల్లును అడ్డుకోకుండా సహకరించి మీ గొప్పదనం చాటుకోండి. దేశానికి హాని చేసే, నష్టం కలిగించే అంశాలను సభ్యులంతా ఖండించాలి. పంచాయతీల్లో మహిళా రిజర్వేషన్లకు అందరూ అంగీకరించారు. మహిళల్లో రాజకీయ చైతన్యం పెరిగింది. అత్యున్నత చట్టసభల్లో ప్రాతినిధ్యాన్ని మహిళలు కోరుకుంటున్నారు. చీపురు పని కాదు, పార్లమెంటులో సీట్లు కావాలంటున్నారు. ఇప్పుడు మహిళా బిల్లును వ్యతిరేకిస్తే సుదీర్ఘ కాలం శిక్షను అనుభవిస్తారు. దేశ ప్రగతిలో మహిళలకు భాగస్వామ్యం కల్పించాల్సిందే. దేశానికి మేలు చేసే విషయంలో సభ్యులంతా కలవాలి" అని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు.

131వ రాజ్యాంగ చట్టసవరణ బిల్లు, మహిళా రిజర్వేషన్ల బిల్లు, నియోజకవర్గాల పునర్ విభజన బిల్లును లోక్ సభలో ప్రవేశపెట్టింది కేంద్రం. 131వ రాజ్యాంగ చట్ట సవరణ బిల్లును అర్జున్ సింగ్ మేఘవాల్ ప్రవేశపెట్టారు. డీలిమిటేషన్ బిల్లును హోంమంత్రి అమిత్ షా ప్రవేశపెట్టారు. మూడు కీలక బిల్లులపై లోక్ సభలో చర్చ జరుగుతోంది.

# మహిళా బిల్లు కాదది...
# మారీచ బిల్లు




లోక్‌సభ వేదికగా 131వ రాజ్యాంగ సవరణ (డీలిమిటేషన్) బిల్లు, అలాగే మహిళా రిజర్వేషన్ బిల్లు (నారీ శక్తి వందన్ అధినియమ్) వీగిపోవడం భారత రాజకీయాల్లో సంచలనంగా మారింది. ఈ వ్యవహారంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఇది చారిత్రాత్మక విజయమని.. దేశ ప్రజాస్వామ్యానికి ఇది ఒక కీలక మలుపు అని ఆయన పేర్కొన్నారు. దీంతో ఈ వ్యవహారం తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఈ మేరకు సీఎం రేవంత్ సోషల్ మీడియా వేదికగా.. లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే నాయకత్వంలో ప్రజాస్వామ్య శక్తులన్నీ ఏకమై "జాతీయ విపత్తు"ను అడ్డుకున్నాయని అన్నారు. ఈ బిల్లులను "నల్ల బిల్లులు"గా పేర్కొంటూ, దేశ సమగ్రతకు ముప్పుగా అవి మారే అవకాశముందని విమర్శించారు. ఈ పోరాటంలో భాగస్వాములైన ప్రముఖ నేతలు.. వీ. ఖ. స్టాలిన్, మమతా బెనర్జీ, అఖిలేష్ యాదవ్, శరద్ పవార్, ఉద్ధవ్ థాకరే, లాలూ ప్రసాద్ యాదవ్, హేమంత్ సోరెన్, ఫరూక్ అబ్దుల్లా, నవీన్ పట్నాయక్, అరవింద్ కేజ్రీవాల్ వంటి నేతలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. విపత్కర పరిస్థితుల్లో విపక్షాల ఐక్యత దేశ ప్రజాస్వామ్య బలాన్ని చాటిందని కొనియాడారు. అలానే మహిళా రిజర్వేషన్ బిల్లును డీలిమిటేషన్, కులగణనతో ముడిపెట్టడాన్ని తీవ్రంగా వ్యతిరేకించిన విపక్షాలు.. ఈ అంశాన్ని ప్రజల ముందుకు తీసుకెళ్లడంలో విజయవంతమయ్యాయని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కేవలం రాజకీయ లాభాల కోసం దేశ రాజకీయ మ్యాప్‌ను మార్చే ప్రయత్నాలను అడ్డుకున్నామని ఆయన స్పష్టం చేశారు. అలానే మంత్రి సీతక్క కూడా స్పందిస్తూ, "లక్ష్యం మాత్రమే కాదు, దాన్ని సాధించే మార్గం కూడా నైతికంగా ఉండాలి" అని వ్యాఖ్యానించారు. ఎలాంటి షరతులు లేకుండా మహిళా రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇక టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమమార్ గౌడ్ కూడా బీజేపీపై విమర్శలు గుప్పిస్తూ, మహిళా రిజర్వేషన్ల పేరుతో డీలిమిటేషన్ కుట్ర ద్వారా ఉత్తర భారత రాష్ట్రాలకు అధిక సీట్లు కేటాయించే ప్రయత్నం జరిగిందని ఆరోపించారు. దేశవ్యాప్తంగా కులగణన పూర్తి చేసిన తర్వాతే ఇలాంటి కీలక నిర్ణయాలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య శక్తులు ఏకమైతే ఎలాంటి చట్టాన్నైనా అడ్డుకోవచ్చని ఈ సంఘటన నిరూపించిందని పేర్కొన్నారు. ఇదే దిశగా సమానత్వం కోసం పోరాటం కొనసాగుతుందని చెప్పారు.

జన సమయం
సామాజిక, రాజకీయ పక్షపత్రిక

# జర్నలిస్టుల సంక్షేమానికి నిరంతర చేయూత

## మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

## అట్టహాసంగా ప్రెస్ క్లబ్ సర్వసభ్య సమావేశం







మహబూబ్‌నగర్ (జనసమయం ప్రతినిధి): జర్నలిస్టుల సంక్షేమానికి నిరంతరం సహాయ సహకారాలు అందిస్తానని ప్రభుత్వ విప్, మహబూబ్ నగర్ శాసనసభ్యులు యెన్నం శ్రీనివాస్ రెడ్డి చెప్పారు. మహబూబ్ నగర్ ప్రెస్ క్లబ్ సర్వసభ్య సమావేశం అధ్యక్షుడు నరేంద్ర చారి అధ్యక్షతన అట్టహాసంగా కొనసాగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తాను 29 ఏళ్ల వయసులోనే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేసి రాజకీయాలను ప్రవృత్తిగా ఎంచుకున్నానని నాటి నుండి నేటి వరకు జర్నలిస్టులతో తనకు అవినాభావ సంబంధం ఉన్నదని తెలిపారు. ఉద్యమ సమయంలో తెలంగాణ సాధన కోసం చేసిన అనేక కార్యక్రమాల్లో జర్నలిస్టులు తనకు అండగా నిలిచారని గుర్తు చేసుకున్నారు. తెలంగాణ ఏర్పాటు తదనంతరం నిరంకుశ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు తొమ్మిదేళ్లపాటు జరిగిన పోరాటంలోనూ నిజాయితీగా పోరాటం చేశానని చెప్పారు. తాను బీఆర్ఎస్ లో ఉన్న, బిజెపిలో ఉన్న, ప్రస్తుతం కాంగ్రెస్ లో ఉన్న జర్నలిస్టుల పక్షపాతిని చెప్పారు. ప్రెస్ క్లబ్ భవనాన్ని మరింత హంగులతో తీర్చిదిద్దేందుకు తనవంతు సహకారం అందిస్తానని తెలిపారు. దేశంలో ఎవరూ ఆలోచించని విధంగా జర్నలిస్టుల సంక్షేమ సంఘం నిధి ఏర్పాటు చేశానని తెలిపారు. తాను పదవిలో కొనసాగినన్ని రోజులు నెలకు లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సాయం అందజేస్తానని పునరుద్ఘాటించారు. రాష్ట్ర ఖజానా పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రి ఎమ్మెల్యేల వేతనాలు కోత పెట్టినప్పటికీ జర్నలిస్టులకు ఇచ్చిన హామీ మేరకు వారికి ఆర్థిక సాయం అందజేస్తానని చెప్పారు. ప్రెస్ క్లబ్ ను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రతినెలా తాను అధికారికంగా ప్రెస్ మీట్ నిర్వహిస్తానని అందుకు అయ్యే ఫీజు చెల్లిస్తానని తెలిపారు. మిగిలిన ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎమ్మెల్సీలు ఎంపీలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు సైతం నెలలో కనీసం ఒక్కసారైనా ప్రెస్ క్లబ్ లో ప్రెస్ మీట్ పెట్టుకునేలా ప్రస్తుత కార్యవర్గం చొరవ చూపాలని సూచించారు. రెండు అంతస్తు భవన నిర్మాణానికి 26 లక్షల రూపాయలతో డిపిఆర్ రూపొందిస్తున్నట్లు తెలిపారు. నివేదిక వచ్చిన వెంటనే పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులు ఏదైనా చిన్నపాటి

అనారోగ్యానికి గురైతే అన్ని ప్రైవేటు ఆసుపత్రిలో ఉచితంగా డాక్టర్ కన్సల్టేషన్ కోసం ఒక ఐడి కార్డును ఇచ్చేందుకు ఆలోచన చేస్తున్నట్టు తెలిపారు. ప్రతి జర్నలిస్టు తన వృత్తి విలువల గౌరవాన్ని పెంచే విధంగా కృషి చేయాలని సూచించారు. జర్నలిజం, రాజకీయం రెండూ సమాంతర దృవాలని ఒక జర్నలిస్టు, ఒక రాజకీయ నాయకుడు నిత్యం పక్కపక్కనే నడుస్తూ ఉంటారని ఎవరి వృత్తి ధర్మాన్ని వారు పరిపూర్ణంగా నెరవేర్చాలని అప్పుడే సమాజం మరింత అభివృద్ధి చెందుతుందని తెలిపారు. గతంలో ఇక్కడ పనిచేసిన సీనియర్ జర్నలిస్టులు రఘురామయ్య, హనుమంత్ రెడ్డి వృత్తి విలువలను పెంచిన వారని గుర్తు చేసుకున్నారు. ఉద్యమ సమయంలో కెసిఆర్ సైతం రఘురామయ్యను సమాచారం కోసం సంప్రదించేవారని చెప్పారు. అలాంటి విషయ నిపుణత కలిగిన వారికి జర్నలిజంలో తిరుగులేని ఆధిక్యం ఉంటుందని పేర్కొన్నారు. త్వరలోనే అర్హత కలిగిన జర్నలిస్టులు అందరికీ డబల్ బెడ్ రూములు అందజేస్తామని హామీ ఇచ్చారు. అంతకుముందు ప్రెస్ క్లబ్ వ్యవస్థాపక సభ్యులు రఘురామయ్య, హనుమంతరెడ్డి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వారి జ్ఞాపకార్థం మౌనం పాటించారు. మాజీ మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ జర్నలిస్టులు సమాజాన్ని ప్రభావితం చేసే అందరి మనుషులని ప్రసంసించారు. తన హయాంలో ప్రతి జర్నలిస్టుకు డబల్ బెడ్ రూమ్ ఇచ్చేందుకు కృషి చేశామని తెలిపారు. తాము కట్టిన ఇండ్ల తాళం చెవులను జర్నలిస్టులకు ఇచ్చేందుకు ప్రస్తుత ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తూ కాలం గడుపుతున్నదని, వీలైనంత వెంటనే జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూమ్ లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నరేందర్ చారి జర్నలిస్టుల కుటుంబాలకు ప్రెస్ క్లబ్ భరోసా ఇచ్చే విధంగా అండదండగా ఉంటుందని




ప్రెస్ క్లబ్ సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న డా॥ బండి విజయ్‌కుమార్

అందుకోసం ప్రయత్నం చేస్తుందని తెలిపారు. ప్రధాన కార్యదర్శి నరేందర్ గౌడ్ కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టగా కోశాధికారి పల్లెమోని యాదయ్య ప్రెస్ క్లబ్ ఆర్థిక కార్యకలాపాలను నివేదిక రూపంలో సభ్యులకు అందజేశారు. అనంతరం బ్యాగులను పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్, పిసిసి కార్యదర్శి ఏపీ మిథున్ రెడ్డి, మహబూబ్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మున్సిపల్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఆనంద్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత రెడ్డి, ప్రముఖ న్యాయవాది బెక్కం జనార్దన్. మత్స్య సహకార సంఘం డైరెక్టర్ గోనెల శ్రీనివాస్, 60వ డివిజన్ మున్సిపల్ కార్పొరేటర్ ఉమర్ కొత్వాల్, కాంగ్రెస్ నాయకుడు మైత్రి యాదయ్య, చందు యాదవ్, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి నరేందర్ గౌడ్ కోశాధికారి యాదయ్య, కార్యవర్గ సభ్యులతో పాటు సీనియర్ జర్నలిస్టులు డాక్టర్ బండి విజయ్ కుమార్, ఎం గోపాల్, గాజుల బస్వరాజు, హెచ్. విజయభాస్కరరావు, కేపీ విజయరాజు, కాటమ నాగరాజుగౌడ్, జకీ, మహ్మద్ రఫి, విద్యా సాగర్ రెడ్డి, జెమిని శేఖర్, మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు, ప్రెస్ క్లబ్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పేరూరు స్ఫూర్తి...రాష్ట్రానికి మార్గదర్శి...

## 75 ఏళ్ల ప్రభుత్వ పాఠశాల వజ్రోత్సవ వేడుకల్లో మంత్రి వాకిటి శ్రీహరి



దేవరకద్ర, (జన సమయం విలేకరి):

ఏడు దశాబ్దాల విద్యా వైభవాన్ని సాక్షిగా చేసుకుని పేరూరు జడ్పీహెచ్ఎస్ పాఠశాల వజ్రోత్సవ వేడుకలు ఆదివారం ఉత్సాహభరితంగా జరిగాయి. ఈ వేడుకతో గ్రామమంతా పండుగ వాతావరణంలో మునిగిపోయింది. వేలాదిమంది పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు ఒకే వేదికపై కలిసిన ఈ అరుదైన సందర్భం గ్రామ ఐక్యతకు ప్రతీకగా నిలిచింది. ఈ కార్యక్రమంలో భాగంగా పూర్వ విద్యార్థులు ఉదయం 6 గంటలకు ప్రభాతబేరీతో నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఉపాధ్యాయులతో పాటు గ్రామమంతా తిరిగారు. అంతరం పాఠశాల చేరుకొని 9:30 గంటలకు పాఠశాల ఆవరణలో వరుస లైన్ లో నిలబడి వందేమాతరం, జనగణమన, జయ జయహే తెలంగాణ గీతాలతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆ తర్వాత నాడు చదువు నేర్పిన గురువులకు రెడ్ కార్పెట్ పరిచి పూర్ణకుంభంతో, పూలు వెదజల్లుతూ కోలాటాలతో సంపురంగా ఘన స్వాగతం పలికారు. ఈ వేడుకకు గ్రామస్తులు, పూర్వ విద్యార్థులు, గ్రామ సర్పంచ్ శృతి అరవింద్ కుమార్ రెడ్డి ఆహ్వానం మేరకు తెలంగాణ రాష్ట్ర పశుసంవర్థక, పాడి పరిశ్రమ అభివృద్ధి, క్రీడలు, యువజన మత్స్య శాఖల మంత్రి వాకిటి శ్రీహరి, దేవరకద్ర శాసన సభ్యులు జి. మధుసూదన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ...75 ఏళ్ల క్రితమే విద్య అవసరాన్ని గ్రహించి పాఠశాల స్థాపించిన నేత కీర్తిశేషులు మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ కేకే రెడ్డికి

దూరదృష్టి లేకపోయి ఉంటే ఈరోజు పేరూరు ఇంత ముందుండేది కాదని ,గ్రామ అభివృద్ధి చరిత్రను ఒక్కొక్కటిగా గుర్తు చేస్తూ మంత్రి మాట్లాడారు.నాడు రాష్ట్రంలో అనేక గ్రామాల్లో కరెంట్ రాకముందు.రోడ్లు లేకముందు... ఆసుపత్రులు లేకముందే ఈ ఊరు విద్య కోసం పోరాడింది. అదే ఈరోజు పేరూరుని ప్రత్యేకంగా నిలబెట్టింది అని వ్యాఖ్యానించారు.ఆ దిశగా కృషి చేసిన కేకే రెడ్డి సేవలను గుర్తుచేస్తూ సభలో చప్పట్లు కొట్టించారు.అంతేకాక అదే కుటుంబం నుంచి నేడు సర్పంచ్ గా శృతి అరవింద్ రెడ్డి ఏకగ్రీవ ఎన్నికపై మంత్రి ప్రత్యేకంగా స్పందించారు. ఈరోజుల్లో రాజకీయాలు విభేదాలకు వేదిక అవుతున్నా... ఇంత పెద్ద గ్రామంలో ఏకగ్రీవంగా సర్పంచ్‌ను ఎన్నుకోవడం చిన్న విషయం కాదు... ఇది పేరూరు సంస్కృతి, ఐక్యతకు నిదర్శనం అని అన్నారు.ఇక అభివృద్ధి హామీలను మంత్రి స్పష్టంగా ప్రకటించారు. స్థానిక ఎమ్మెల్యే జిఎంఆర్, కాంగ్రెస్ నాయకులు అరవింద్ కుమార్ రెడ్డి కోరిక మేరకు ఈ వేదిక మీదే చెబుతున్నా... పేరూరుకు మినీ స్టేడియం ఖాయం. యువతకు క్రీడా వసతులు కల్పిస్తాం.ఈ పాఠశాలను ఇంటర్మీడియట్ స్థాయికి అప్‌గ్రేడ్ చేయడం నా బాధ్యత అని ధీమాగా చెప్పారు.అంతేకాక మంత్రి భావోద్వేగంతో ఇంత పెద్ద కార్యక్రమానికి ఈరోజు నేను రాకపోయి ఉంటే... నా జీవితంలో ఒక గొప్ప క్షణాన్ని మిస్ అయ్యేవాడిని. పేరూరు చూపించిన ఈ ఐక్యత, ఈ విద్యాస్ఫూర్తి... రాష్ట్రానికి ఆదర్శం అని చెప్పారు.అనంతరం ఈప్రాంత అభివృద్ధిలో ఎమ్మెల్యే జిఎంఆర్ పాత్రను కొనియాడుతూ... ఎవరు ఏది అడిగితే వారి కోసం కాదు. అడగకపోయినా అభివృద్ధి కోసం కష్టపడే నాయకుడు జిఎంఆర్ అని ప్రశంసించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని ప్రస్తావిస్తూ విద్య, సంక్షేమం, అభివృద్ధి,మూడు రంగాల్లో తెలంగాణను ముందంజలో నిలబెట్టే దిశగా ప్రభుత్వం దూసుకెళ్తోంది అని పేర్కొన్నారు.టీచర్లకు పెద్దఎత్తున బదిలీలు, ప్రమోషన్లు ఇవ్వడం ద్వారా విద్యా వ్యవస్థలో మార్పు తీసుకొచ్చామని తెలిపారు. పేద విద్యార్థులకు నాణ్యమైన బియ్యం, మెరుగైన వసతులు అందించడం ప్రభుత్వం కట్టుబాటని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన నిర్వాహకులకు, గ్రామ ప్రజలకు మంత్రి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# విద్యే పేరూరి బలం... డైమండ్ జూబ్లీ వేడుకల్లో ఎమ్మెల్యే జిఎంఆర్

పేరూరు జడ్‌పీహెచ్‌ఎస్ పాఠశాల 75 ఏళ్ల డైమండ్ జూబ్లీ వేడుకల్లో దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ. 1950లోనే విద్య ప్రాధాన్యతను గుర్తించి పాఠశాల స్థాపించిన గ్రామ పెద్దలు, ముఖ్యంగా కే.కే రెడ్డి సేవలు చిరస్మరణీయం అన్నారు. పాఠశాలలో మ్యాథమెటిక్స్ ల్యాబ్ ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. అలాగే మినీ స్టేడియం కోసం మంత్రి వాకిటి శ్రీహరిని కోరగా, మంత్రి మంజూరు చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ప్రభుత్వం విద్యాభివృద్ధికి కట్టుబడి ఉందని, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడమే లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.అనంతరం వివిధ గ్రామాల నుంచి వచ్చే విద్యార్థులకు 60 సైకిళ్లను పంపిణీ చేశారు.రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్‌పర్సన్ మాజీ ఎమ్మెల్యే కొత్తకోట సీతా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ... పేరూరు పాఠశాలకు తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఎంతో అభివృద్ధి చేశానని, నేడు 75 వసంతాలు జరుపుకోవడం సంతోషంగా ఉందని ప్రాణన రోజుల్లో శతజయంతి ఉత్సవాలు కూడా జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నానని పేర్కొన్నారు.

# రాజ్యాధికార స్వాప్నికుడు బాబాసాహెబ్ డా. బి. ఆర్ అంబేద్కర్



కొంగరి జానయ్య
స్కూల్ అసిస్టెంట్ తెలుగు
9533197742

అజ్ఞానపు చీకట్లను చీల్చుకుంటూ ఉదయించిన జ్ఞాన సూర్యుడు బానిస సంకెళ్లను తెంచిన నీలి విప్లవ వీరుడు, శతాబ్దాల అణిచివేతను అక్షరాలతో అంతం చేసి అధికారాన్ని సామాన్యుడి దగ్గరికి చేర్చిన రాజకీయ సూత్రధారి. బాబాసాహెబ్ భారతరత్న డా.భీమారావు అంబేద్కర్ గారి జీవిత ప్రస్థానం అవమానాల హాలాహలాన్ని మింగి ఆత్మాభిమాన అమృతాన్ని పంచిన ఆ విశ్వమేధావి పుట్టినరోజు సందర్భంగా ఆయన ను స్మరించుకోవడం మనందరి కనీస ధర్మం.ఆయన ఒక కులానికో ఒక వర్గానికో పరిమితం కాదు. ఆయన సమస్త భారత జాతి గర్వించదగ్గ మహాపురుషుడు. ఆయన నిరంతర పోరాటాలు ఇవ్వని స్వేచ్ఛ లేదు. ఇవ్వని హక్కులు లేవు. కానీ ఆ హక్కులు ఆ స్వేచ్ఛ ప్రమాదంలో ఉన్నాయి.ఆనాటి నుండి ఈనాటి వరకు మనువాద శక్తులు బాబా సాహెబ్ అంబేద్కర్ గారి ఆలోచన విధానాన్ని అంతం చేయాలని కుట్రలు పన్నుతూనే ఉన్నాయి. నాటి బ్రిటిష్ పాలనలో దేశం లో మనువాదులు మొత్తం బాబాసాహెబ్ పై వ్యతిరేక నినాదాలు చేస్తున్న వయోజన ఓటు హక్కు, ప్రత్యేక నియోజకవర్గం కావాల్సిందేనని 1930, 1931, 1932 లో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశాలలో అప్పటి బ్రిటిష్ పాలకులను ఒప్పించి కమ్యూనల్ అవార్డు తీసుకురావడం ఈ దేశ బీసీ ఎస్సీ ఎస్టీల ప్రజల అదృష్టం. నేడు నేడు ఆ రిజర్వేషన్లు ప్రమాదంలో ఉన్నాయి.ఓవైపు ఈ బీసీ రిజర్వేషన్ల పేరుతో బీసీ వర్గాల రిజర్వేషన్లకు గండి కొట్టారు. ఒక వ్యక్తికి ఇష్టమైన మతాన్ని స్వీకరించే హక్కు భారత రాజ్యాంగం ద్వారా కల్పించబడింది.

కానీ ఫలానా మతంలో ఉంటేనే రిజర్వేషన్లు వర్తిస్తాయని ఉండకపోతే హక్కులు, స్వేచ్ఛలు ఉండవంటూ వస్తున్న తీర్పులు దేశంలో షెడ్యూల్డ్ కులాలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. ఈ దేశ మూలవాసులైన ఎస్సీ ఎస్టీ బీసీలైన మనల్ని రిజర్వేషన్లను దూరం చేసే కుట్రలు జరుగుతున్నాయి. ఇప్పుడు మనం మేల్కొనకపోతే బాబాసాహెబ్ తన కుటుంబాన్ని జీవితాన్ని త్యాగం చేసి అహర్నిశలు శ్రమించి సాధించి ఇచ్చిన సామాజిక రాజకీయ ఆర్థిక హక్కులు కాలరాయపడతాయి. బాబాసాహెబ్ అంబేద్కర్ గారు మనకు ఇచ్చింది రాజ్యాంగ మాత్రమే కాదు ఒక ఆలోచన విధానం ఆ ఆలోచన విధానం పార్లమెంటు, అసెంబ్లీలో అధికారం సాధించినప్పుడే సంపూర్ణం అవుతుంది. కాబట్టి ఆ రాజ్యాంగం మరియు ఆలోచన విధానాన్ని కాపాడి భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత మనపై ఉన్నది. బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశించిన కుల నిర్మూలన సమాజం ఇంకా ఏర్పడలేదు. ప్రభుత్వాలు తగిన కృషి చేయలేక కులం రోజురోజుకు బలపడుతున్నది. కుల నిర్మూలన సమాజ బాధ్యతను విద్యావంతులు తమ భుజాల మీద వేసుకొని ప్రజలను చైతన్యం చేయాల్సిన అవసరం ఉంది. అటువంటి పని జరగకపోగా కులాంతర వివాహాలు చేసుకున్న వారిపై ఈ కంప్యూటర్ యుగంలో కూడా దాడులు చేయడం, కులోన్మాద హత్యలు చేయడం అంటే ప్రపంచంలో మన దేశం ఎంత సామాజిక వెనుకబాటుతనం ఎంత ఉందో అర్థం చేసుకోవచ్చు. అంటే బాబాసాహెబ్ ఆశించిన కులరహిత సమాజం కనుచూపుమేరలో కూడా లేదు. ప్రజలు కులవివక్ష పాటించకుండా ఉండడానికి వారి ఆలోచన సరళిలో మార్పు తేవడానికి కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. 2047 లో భారతదేశం స్వాతంత్రం సాధించి 100 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా శతాబ్ది ఉత్సవాలు జరుపుకోవడానికి ఇంకా 21 సంవత్సరాలు ఉంది. సభలు,సమావేశాల ద్వారా ప్రజలను సామాజికశీగా చైతన్యశీ చేయడానికి ప్రత్యేకంగా ప్రభుత్వం బడ్జెట్ కేటాయించాలి. హై స్కూల్ స్థాయి నుండి పీజీ స్థాయి వరకు ప్రతి తరగతి సాంఘిక శాస్త్రంలో, భాషలలోబాబాసాహెబ్ అంబేద్కర్ గారి జీవిత చరిత్రను ఆయన రచించిన కుల నిర్మూలన సాహిత్యాన్ని పాఠ్యాంశాలుగా పెట్టాలి. అలా చేసినప్పుడే విద్యార్థులకు నిరంతర బోధన జరుగుతుంది. యూనివర్సిటీలలో కుల తత్వంతో వస్తున్న విద్యావంతులు కుల నిర్మూలన దిశగా బయటికి వస్తారు.

జన సమయం
సామాజిక, రాజకీయ పక్షపత్రిక

## రాజ్యాంగం


# ప్రస్తావన

## (పీఠిక)

భారతదేశ ప్రజలమగు మేము, భారతదేశమును సార్వభౌమ్య, సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యముగా (Sovereign Socialist Secular Demo-cratic Republic) మరియు అందలి పౌరులెల్లరకు సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయమును, (Social, Economic and Political Justice) భావము, భావప్రకటన, విశ్వానము, ధర్మము, ఆరాధనా – స్వేచ్ఛను (Liberty of thought, expression, belief, faith and worship) అంతస్తులోను, అవకాశములలోను– సమానత్వమును (Equality of Status and of opportu-nity) ?

వ్యక్తి గౌరవమును, (Dignity of the individual) జాత్యైక్యత మరియు (Unity and integrity of the Nation) సౌభ్రాతృత్వమును, (Fraternity) పెంపొందించుటకు, సత్యనిష్ఠా , (having solemnly resolved). ఈ 1949వ సంవత్సరము నవంబరు ఇరువదియారవ దినమున మా రాజ్యాంగ సభయందు ఇందుమూలముగా, ఈ రాజ్యాంగమును అంగీకరించి, అధిశాసనము చేసి (enact) మాకు మేము ఇచ్చుకొన్నవారము ప్రస్తావనపై వ్యాఖ్యానము

‘ప్రస్తావన’ అను పదమును ‘అవతారిక’ అని కూడా వ్యవహరించెదరు. సాధారణంగా సాధారణ చట్టానికి ఉన్న ప్రాధాన్యత అవతారికకు ఉండదు. అయితే, రాజ్యాంగ శాసనంలోని అవతారికకు ఎంతో ప్రాధాన్యత ఇవ్వబడింది. ఇది రాజ్యాంగ నిర్మాతల మనసులలో దాక్కొన్న భావం వెలికితీసే తాళం చెవి వంటిది. ఈ అవతారిక భాగాన్ని ‘రాజ్యాంగ శాసనసభ’ చివరి దశలో నిర్ధారించారు రాజ్యాంగ




రూపకల్పనలో ఇమిడివున్న ప్రాథమిక సూత్రాలు ఏమిటో అవతారిక పరిశీలన వల్ల తెలుస్తోంది. పండిట్ ఠాకూర్ దాస్ భార్గవ, అవతారిక పై తన అభిప్రాయాలను ఇలా వ్యక్తపరిచారు:

రాజ్యాంగంలో ‘అవతారిక చాలా విలువగల భాగం. ఇది మన రాజ్యాంగవు ఆత్మ. గ్యాంగమునకు తాళం చెవి వంటింది. రాజ్యాంగ విలువలను మదింపు వేయడంలో అవతారిక గీటు రాయి. రాజ్యాంగంలో గల 444 ఆర్టికల్స్. అవతారిక అనే గీటురాయితో నిర్ధారించబడి ఉంటాయి. ఆ నిబంధనలు, అవతారిక పరీక్షకు లోబడి నిలిచినవి, మంచివి. అవతారిక అనేది ఉత్కృష్టమైన వచన కావ్యం కాదు. ఇది సౌష్టవమైనది. అందుచేత రాజ్యాంగంలోని నిబంధనలన్నింటిని అనతారిక అనే గీటు రాయిని (examine the provisions of the Constitution on the by this touch stone of the Preamble) 22, ఉంటుంది. ఆ విధంగా ఒక రాజ్యాంగంలోని నిబంధనలు మంచివి అవునా? కాదా? అను విషయాన్ని నిర్ధారించాలి. (ఠాకూర్

దాస్ భార్గవ 18 నవంబరు 1949, రాజ్యాంగ నిర్మాణ శాసన సభలో.)

అవతారికకు సవరణలు: భారత రాజ్యాంగంలోని అవతారిక (ప్రస్తావన)ను 1976 లో

రాజ్యాంగ (42వ సవరణ) చట్టం ద్వారా సవరించడం జరిగింది. "సార్వభౌమ్య ప్రజాస్వామ్య గణతంత్రరాజ్యము" అను పదములకు బదులుగా "సార్వభౌమ్య, సామ్యవాద, లౌకిక, (For the words Sovereign, Democratic Republicµµ, the words Sovereign, Socialist, Secular, Democratic Republic) అదే విధంగా జాత్యైక్యత అను వదము స్థానే, "జాత్యైక్యత మరియు అఖండత" (For the words Unity of the Nationµµ, the words unity and integrity of the nationµµ) ఉంచడం జరిగింది.

అవతారిక ప్రయోజనాలు : రాజ్యాంగంలోని అవతారిక ప్రయోజనాలను, సుప్రీంకోర్టు,

కేశవానంద భారతి స్టేట్ ఆఫ్ కేరళ (AIR 1973 SC1461) కేసులో వివరించింది. అత్యున్నత న్యాయస్థానం, అవతారిక ఈ క్రింది ప్రయోజనాలను సాధించడానికి ఉద్దేశిస్తున్నదని వక్కాణించింది.

(ఎ) ఈ అవతారిక రాజ్యాంగ అధికారం ఎక్కడి నుండి ఉద్భవమైందో ఆ వనరు (source) అనగా "భారత ప్రజలను" సూచిస్తోంది.

(బి) రాజ్యాంగాన్ని అమల్లోకి తెచ్చిన, అనుశాసనిక క్లాజును కలిగివుండటం.

(సి) ఇది భారత ప్రజలు, పౌరులందరికి భద్రత నానగుటకు మరియు ప్రాథమిక ప్రభుత్వమును (Basic Type of Govt.) మరియు రాజకీయ వ్యవనను (Polity) సాపించుటకు ఉదేశించిన మహోన్నతమైన హక్కులు, స్వేచ్ఛలను ప్రకటించింది

భారత ప్రజలమైన మేము (We, the people of India) : రాజ్యాంగంలోని అవతారికలో

భారత ప్రజలు ఈ దేశమును సార్వభౌమిక, సామ్యవాద, లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా ప్రకటించడాన్ని, నిష్టాపూర్వకంగా తీర్మానించామని నొక్కి వక్కాణిస్తోంది భారత ప్రజలు, ఈ రాజ్యాంగమును అంగీకరించి, అధిశాననము చేసి, తమకు తామే 1949 నవంబరు 26 న ఇచ్చుకొన్నారన్న విషయాన్ని కూడా స్పష్టపరుస్తోంది. భారత ప్రజలమైన మేము అనే వదబంధం, భారత ప్రభుత్వ ప్రాధికారిత, యావత్ భారతదేశ ప్రజలందరి నుండే వచ్చిందన్న విషయాన్ని స్పష్టపరుస్తున్నది. ఈ పదబంధం వల్ల, బయటి నుండి బ్రిటిష్ రాజరికవు అధికారము, అంతర్గతంగా భారత రాజుల అధికారము తొలగించబడుతోంది. ఈ వదబంధం వల్ల, ఎవరుగాని తాను సమ్మతించని ప్రభుత్వ ప్రాధికారమునకు బద్ధుడుకావలసిన అవసరం లేదు. తన అభిప్రాయంలో, ప్రభుత్వ ప్రాధికారం కూడ చేరివుందన్న సంగతి యదారం. భారత ప్రజల ప్రతినిధులైన వారిచేత, భారత రాజ్యాంగం, అందులో విహితవరిచిన రీతిలో మాత్రవే నవరించబడటానికి అవకాశంవుంది.

సార్వభౌమత్వము (Sovereignty): సార్వభౌమత్వము అనగా, ప్రభుత్వవు స్వేచ్ఛాయుత

ప్రాధికారిత, ప్రభుత్వమునకు ఏదేని విషయముపై చట్టం తీసుకురావడానికి ఆంక్షలతో కూడిన అధికారము ఉంది. అది. ఇతర ప్రభుత్వవు నియంత్రణకు లోను కానవుడు. ప్రభుత్వమును సార్వభౌమిక ప్రభుత్వముగా చెప్పబడును. అంటే, ఒక ప్రభుత్వము ఏ ఇతర ప్రభుత్వము యొక్క జోక్యము లేకుండా అంతర్గత, బహిర్గత విషయములో స్వేచ్ఛగా నిర్ణయము తీసుకొను సామర్థ్యమును కలిగి ఉండుటను సార్వభౌమిక అధికారము అంటారు.

భారత ప్రజల చేత ఏర్పాటు చేసుకొనబడిన భారత రాజ్యాంగము, యొక్క అధికార మూలము భారత ప్రజలు అంటే అధికారమంతా వారి యందే విహితమై వున్నది. భారతదేశం కామన్వెల్త్ దేశాల సమాఖ్యలో సభ్యురాలిగా




ఉండడం తన సార్వభౌమత్వమునకు అనంగతమైనదని కొందరు విమర్శిస్తూ వుంటారు. కామన్ వెల్త్ దేశాల సమాఖ్యతో భారతదేశము సభ్యత్వము వల్ల అది సార్వభౌమత్వము లేని రాజ్యంకాదు. ఎందుకంటే ఆ సమాఖ్యలో తన ఇష్టత మేరకు ప్రవేశించడానికి మరియు అందు నుండి విరమించడానికి అనువుగా రాజ్యాంగం చేత కాంట్రాక్టు ఏర్పాటు ప్రాతిపదికపై ఏర్పడినది.

భారత ప్రధాన మంత్రి యైన వండిట్ జవహర్ లాల్ నెహ్రూ రాజ్యాంగ శాసనసభలో ఈ క్రింది ప్రకటనను చేశారు.

"సంపూర్ణ స్వరాజ్యాన్ని సాధిస్తామని మనము చాలా కాలం క్రితం ప్రతిజ్ఞ చేశాం. దానిని సాధించాం కూడా. ఒక దేశం మరో దేశంతో సంబంధం పెట్టుకోవడం వల్ల అది తన స్వేచ్ఛను కోల్పోదు. కామన్ వెల్త్ దేశాల సమాఖ్యలో స్వేచ్ఛగా చేరడం వల్ల బాధ్యతలు ఏవీలేవు. ఇందులో నరళత, పూర్తి స్వేచ్ఛా ఉంటాయి. ఇందులోని ఏ నభ్య దేశమైన తాను అనుకున్నప్పుడు బయటకు వెళ్ళడానికి (సభ్యత్వాన్ని విరమించు కోవడానికి) అవకాశం ఉందన్న విషయము విషం జగత్ప్ర సిద్ధము, ఐక్యరాజ్య సమితిలోను భారతదేశం సభ్యత్వము కలిగి ఉండడం ఇతర దేశాలతో సాంస్కృతిక సహ జీవనం సాగించాలన్న కోరిక ఫలితమే. అంతర్జాతీయ వ్యవహారాలలో మనం తీసుకొనే మైత్రి సంబంధాలు కలిగి ఉండాలని మరియు ప్రపంచ ప్రజలతో భారత ప్రజలు శాంతియుతంగా ఏదేని నిర్ణయం మన సార్వభౌమత్వంతో రాజీవడకుండా స్వతంత్రంగా తీసుకున్నది. అందుకేక అంతర్జాతీయ సంస్థలలో భారతదేశం సభ్యత్వం కలిగి ఉండటం, రాజ్యాంగంలోని అవతారికలో పొందుపరచబడిన సార్వభౌమత సూత్రమునకు ఏ విధంగానూ వ్యతిరేకం కాదు."

సామ్యవాదం (Socialism) : అవతారిక, సామ్యవాద సిద్ధాంతం, భారత రాజ్యాంగంలో

అంతర్లీనంగా ఉందని ప్రకటించింది. ఈ వదానికి నిర్దిష్టమైన అర్థం లేదు. ఈ వదం ప్రజాస్వామ్య లేదా కమ్యూనిష్టు ప్రాతిపదిక రాజ్యాంగాలన్నింటిలోను వాడబడింది. సాధారణంగా సామ్యవాదం అనేవదం, ఉత్పత్తి వనరులు పూర్తిగా కాని లేదా పాక్షికముగా గాని ప్రభుత్వముచే నియంత్రించబడు ప్రభుత్వ విధానమును సూచిస్తుంది. అయితే ప్రపంచీకరణ మరియు నరళీకరణలో ఇటీవల పెరిగిన ధోరణులు భారతదేశములో సామ్యవాద



పొందుపరచబడినట్లు మనము గుర్తించవచ్చు. ఎందుకంటే అవతారికలోని స్వేచ్ఛ, విశ్వాసము, నమ్మకము అనే వాక్యాలలోను, రాజ్యాంగములోని 25 నుండి 28 వరకు గల ఆర్టికల్స్లోను అంతరాత్మ ననుసరించి స్వాతంత్ర్యము, స్వేచ్ఛాయుత మతావలంబన, ఆచరణ ప్రచారముల యొక్క స్వేచ్ఛకు హామీ ఇవ్వడం జరిగింది.

సిద్ధాంతమును తీవ్రంగా నీరుకార్చింది. డి.యస్. నకారా యూనియన్ ఆఫ్ ఇండియా (ఎ.ఐ.ఆర్..1983 యస్.సి.130) కేసులో సుప్రీంకోర్టు సామ్యవాద ప్రాథమిక స్వరూపము. కార్మికులందరికీ పుట్టినప్పటినుండి చనిపోయేటంతవరకు ఒక చెప్పుకోదగిన జీవన ప్రమాణాన్ని సమకూర్చడమేనని వక్కాణించింది. దీని లక్ష్యం ఆర్థిక సమానతను దేశ ఆదాయాన్ని మాదాన్ని న్యాయోచిత రీతిలో పంపిణీ అయ్యేటట్లు చూడడం. ఇది మార్క్సిజమ్, గాంధీజమ్లల సంయోగము ఇలాంటి సామ్యవాదాన్ని దేశంలో నెలకొల్పాలని ఉద్దేశించబడింది. సామ్యవాదలక్ష్యం కొందరికి కాకుండా అందరి యోగ క్షేమాలు కోరడమే.

లౌకికత్వం (Secularism) : ఈ వదాన్ని 1976వ రాజ్యాంగ సవరణ ద్వారా భారత రాజ్యాంగంలోని అవతారికలో చేర్చడం జరిగింది. లౌకిక రాజ్యమంటే ఒకానొక మతాన్ని రాజ్య మతంగా గుర్తించని రాజ్యం. ఇక్కడ అన్ని మతాలు సమానంగా ఆదరింపబడతాయి. ఈ పదము వాడకుండానే ఈ వదము యొక్క సారాంశాన్ని భారత రాజ్యాంగంలో

భారతదేశములో ప్రభుత్వము అన్ని మతాల పట్ల తటస్థతను, నిష్పాక్షికతను చూపాల్సిఉంది. మన రాజ్యాంగం. లౌకిక రాజ్యానికి హామీ ఇస్తున్నది. భారత రాజ్యాంగముపై వ్యాఖ్యానించిన సుప్రసిద్ధ వ్యాఖ్యాత అయిన డాక్టర్ దురాదాను బాను తన భారత భారత రాజ్యాంగ శాసనము “1998 (పేజీ 4 ఫుట్ నోట్)లో” తాకిత అనే”ఈ వదం నిర్దిష్టమైనది. ప్రభుత్వం అన్ని మతాలను సమానంగా గౌరవించాలన్నదే దీనికి అర్థం అని చెప్పారు. భారత సుప్రీంకోర్టు ఎస్.ఆర్. బొమ్మై ఊా. యూనియన్ ఆఫ్ ఇండియా (1994 3 యస్.సి.సి. 1 పేరా 153) లో లౌకికత్వం భారత రాజ్యాంగ ప్రాథమిక లక్షణాలలో ఒకటిగా వరిగణించింది.

‘ప్రజాస్వామ్యం’ (Democracy) : అనే మాటను నమగ్రమైన అర్థంలో అంటే ప్రాతినిధ్య

పూర్వక ప్రజాస్వామ్యం అనే అర్థంలో ఉపయోగించారు. అయితే మన రాజ్యాంగంలో ప్రజలకు రెఫరెండం లేదా ఇనిషియేటివ్ వంటి అవకాశాలు లేవు. అందుచేత మన రాజ్యాంగం పరోక్ష

# ఈ రోడ్డుకు మోక్షం ఎప్పుడు ?
## 10 గ్రామాల ప్రజల కష్టాలను తీర్చేది ఎవరు?
## జిల్లా కలెక్టరా? ప్రజా ప్రతినిధులా?





**సలీం-జర్నలిస్టు నారాయణపేట**

నారాయణపేట మండలం అప్పక్పల్లి టు కోయిలకొండ వయా కోటకొండ వరకు 27 కిమీ దాదాపుగా 56కోట్ల రూపాయలతో డబల్ రోడ్డు మంజూరు చేయడం జరిగింది. గత టిఆర్ఎస్ ప్రభుత్వం, అప్పటి ఐటీ శాఖడ మున్సిపల్ మంత్రివర్యులు కేటీఆర్ 56 కోట్ల రూపాయలతో శంకుస్థాపనలు చేశారు , దాంతో ఈ ప్రాంత ప్రజలు ముఖ్యంగా కోటకొండ, బోయిలపల్లి , బొమ్మన్ పాడు, అభంగాపూర్, తిరుమలపూర్ గ్రామాల ప్రజలు చేసిన పోరాటం ఫలించిందని, ప్రజలు చేసిన పోరాటాల ఫలితంగా డబల్ రోడ్డు మంజు కావడంతో చుట్టుపక్కల ప్రజలు చాలా సంతోషించారు. డబల్ రోడ్డు మంజూరు అయింది అని , సంతోషపడ్డారు.పనులను ప్రారంభించి అప్పక్పల్లి టు బోయిలపల్లి వరకు రోడ్డును పూర్తి చేశారు .సంవత్సరం కాలంలో, బోయిలపల్లి టు బొమ్మనపాడు వరకు దాదాపు 4 కిలోమీటర్లు రోడ్డును వేయకుండా వదిలేశారు.కాంట్రాక్టర్ ని అడిగితే బిల్లులు రావడం లేదు ,అందుకే ఆపేశానని చెప్తున్నారు. రెండు సంవత్సరాలు గడుస్తున్న ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే , ఎంపీ ,కలెక్టర్ ఎవరు స్పందించడం లేదు. ఆ చుట్టుపట్ల ప్రజలు నిత్యం వందలాది మంది నారాయణపేట జిల్లా కేంద్రానికి వ్యాపారం మీద, రెవెన్యూ పనుల కొరకు , ముఖ్యంగా ఎవరైనా అనారోగ్యం పాలైతే హాస్పిటల్‌కి వెళ్లడానికి అంబులెన్స్ రావడానికి కూడా పరిస్థితి లేదు. ముఖ్యంగా కోటకొండ ,తిరుమలపూర్, అబంగాపూర్ ,బొమ్మను పాడు, నమలపల్లి ,గని మోని బండ గ్రామాల మహిళలు, గర్భవతులు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి ఇదే దారిన వెళ్లాల్సి ఉంటుంది . కానీ ఆ దారిలో వెళ్లాలంటే



నరకం కన్నా దారుణమైన పరిస్థితి. ఈ చుట్టుపక్కల ప్రాంత విద్యార్థులు చదువుకోడానికి నారాయణపేటకు వందలాదిమంది వెళుతుంటారు. వెళ్లాలంటే బస్సులు రావాలి .రోడ్డు పరిస్థితి చూసి బస్సులు నడిపించడమే మానేశారు. వారు దాంతో విద్యార్థులు ప్రైవేట్, వాహనాలను అశ్రయించాల్సి వస్తుంది. ప్రవేట్ వాహనాల వాళ్ళు కూడా ప్రజలు ఎక్కుతున్నారు అని సంతోషించాలో లేక ఆ రోడ్డు మీద వాహనాలు నడపలేక వచ్చిన డబ్బులు రిపేర్లకి పెట్టాల్సి వస్తున్నది.దాంతో ప్రైవేట్ వాహనాల వాళ్లు కూడా నడపలేక ,జీవనం గడుపుకోలేక వచ్చిన డబ్బులు ఆ వాహనాల రిపేర్లకి సరిపోవడంతో లబోదిబోమం టున్నారు.ఇన్ని సంఘటనలు ఇన్ని చుట్టుపక్కల ప్రజల ప్రాంతాల బాధలు చూసి చూడనట్టు ఉంటున్న జిల్లా ఆర్ అండ్ బీ అధికారులు, జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే ,ఎంపీలు ఉన్న ఈ రోడ్డు దుస్థితి గురించి ఎవరు పట్టించుకోక పోవడం దారుణం. కోటకొండలో వామపక్ష పార్టీలైన సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు, స్థానిక ఎమ్మెల్యేకు అనేక సందర్భాలుగా అనేక సార్లు వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. ఆందోళనలు చేశారు.అందరూ తీసుకోవడమే తప్ప ఎవరు రోడ్డుమీద దృష్టి సారించలేక పోతున్నారు. జిల్లాకు ఇప్పటికీ ముగ్గురు కలెక్టర్లు మారిపోయారు. కానీ రోడ్డును పట్టించుకునే కలెక్టర్ గానీ,ఆర్అండ్ బి అధికారులు కానివ్వండి ,ప్రజాప్రతినిధులు ఎవరు కూడా అప్పక్పల్లి నుండి కోటకొండ-కోయిలకొండ వరకు మంజూరైన డబల్ రోడ్డు మీద దృష్టి పెట్టలేకపోతున్నారు. దాంతో ఈ ప్రాంత ప్రజలకు తీవ్ర రవాణా అసౌకర్యం కలుగుతున్నది. ఇప్పటికైనా కొత్త జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు ,ఎంపీలు ప్రజాప్రతినిధులు స్పందించి మధ్యలో ఆగిపోయిన డబల్ రోడ్డు పనులను పూర్తి చేయాలని ఆ ప్రాంత ప్రజలు కోరుతున్నారు. వచ్చేది వర్షాకాలం కాబట్టి రాకపోకలకు ఇంకా ఇబ్బందులు కలుగుతాయని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. వర్షాకాలం వచ్చేలోపు రోడ్డు పనులు పూర్తి చేయకపోతే ప్రజలను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాలు చేయడానికి వామపక్ష పార్టీలైన సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ సిద్ధమవుతున్నది.చూడాలి ప్రభుత్వాలు ప్రజాప్రతినిధులు జిల్లా అధికార యంత్రాంగం స్పందించి ప్రజల ఆకాంక్ష అయినా డబల్ రోడ్డు పనులను పూర్తి చేస్తారో ?లేదో ?

# పొద్దు ముకా సాయంత్రం

## సాహిత్యం



సూర్యుడు పడమటి గుమ్మంలో మాయమయ్యే
వేళ రాత్రి రహస్యాలు విప్పమంటావా
చందమామా!

భూమండలం రెండో భాగం తెలీని వాడెవ్వడూ
సూర్యుడి అజ్ఞాతవాసాన్ని ఊహించుకోలేడు.
వెలుతురును పోల్చుకోలేని వాడే వెన్నెల
మీద కసి తీర్చుకుంటాడు.

వాలిపోతున్న ఉల్కల్ని చూసి చుక్కలని భ్రమించే
వాడికి కళ్ళల్లో ఇనుపచువ్వలు పూస్తాయి.

శీతరుతువుకి విడాకులిచ్చిన నిప్పుపిట్టలు
రాత్రిపూట కిరణాలు ధరించి కవాతులు చేస్తాయి.

ఏలినవారి చీకటికళ్ళ కెప్పుడూ
కిరణాలు మారణాయుధాలే.
చందమామా! నా స్వర్గసీమా

నిజం చెప్పు పంచమ వేదం
కారుమబ్బులు, నల్లకాకి మబ్బులు చుక్కల్ని
మూసెయ్యడం నువ్వు కళ్ళారా చూడలేదా
చందమామా! అర్ధరాత్రి

సూర్యుడు భూగర్భస్త శిశువై ధ్యానించే వేళ
రాత్రి రహస్యాలు భరిస్తావా చందమామా!

చేతులు ముడుచు కున్నట్లే
ఆకుల్నీ ముడుచుకున్న
నిద్రగన్నేరు చెట్ల అచేతనాన్ని
చూసినప్పుడు

తలలెత్తి నిలుచున్న గడ్డిపోచలకు
సలాములు చెయ్యాలి.
ధరణి తంత్రుల్ని మీటే వేళ్ళను
పోల్చుకోలేని వాడే
మర్రి ఊడల్ని ఆడిపోసుకుంటాడు.

కొమ్మల్ని నరికినవాడి అజ్ఞానాన్ని వెక్కిరిస్తూ చెట్లు
తలకిందులుగా మొలకెత్తినప్పుడు వేళ్ళు
విస్తరించి
రేపటి ఉదయాలను చిగురిస్తాయి.

నేలపైన అర్ధరాత్రుల్ని పీల్చుకున్న
చెట్లు నేల కింద
మిట్ట మధ్యాహ్నాలను కాస్తుంటాయి.

నీడ నివ్వకుండా చెట్లు వేడిమినివ్వడాన్ని
ఏలినవారు ప్రకృతి విరుద్ధమంటారు.

చందమామా! నా స్వప్నసీమా! నిజం చెప్పు
కాకిరంగు వడ్రంగి పిట్టలు చెట్ల కొమ్మల్ని
పొడిచెయ్యటం నువ్వు చెవులారా వినలేదా
చందమామా!

ఉదయం సూర్యుడి జననం
గుర్తొచ్చి తొలికోడి
తుళ్ళిపడే వేళ రాత్రి రహస్యాలను
స్మరిస్తావా చందమామా!

వీరుల్ని కాచిన పల్లెలకు కంటి
రెప్పలు మూతపడితే
ఒంటి రెక్కలు విచ్చుకుంటాయి.
ప్రభంజనాన్ని పోల్చుకోలేని వాడే
జనాన్ని కాల్చి చంపుతాడు.
తుపాకులకు కట్టు కథల్ని
దట్టించిన మరగుజ్జుల
యిళ్ళల్లో పీనుగులే పక్కలు
సర్దుతాయి.

సంగ్రామ గర్భంలో పెనుగులాడి
గగనతలం మీద మేనువాల్చిన వీరులు
బారులు తీరిన సుసేనలై

సూర్యుడికి జన్మదిన శుభాకాంక్షలు చెబుతారు.
ఇప్పుడిక చూపుడు వేలుకు సైతం
ఏలినవారు చేతులెత్తాల్సిందే.

చందమామా! నా సమరసీమా!
నిజం చెప్పు! చీకటి కాకులు
పొడిచిన సూర్యుడు
పగలు కక్కడం నువ్వు తనివితీరా
అనుభవించవా చందమామా!

– పంచమ వేదం నుండి

**సతీష్ చందర్**

ప్రముఖ సంపాదకులు

# ఎండాకాలం ఒంట్లో వేడి, నీరసం, మలబద్ధకం, వడదెబ్బ అన్నింటికీ ఒక్కటే పరిష్కారం గోంద్ కతీరా

ఆరోగ్యం



మండుతున్న ఎండలకు, వేడి వల్ల కలిగే అనారోగ్యాలకు, శరీరంలో ఉండే వేడిని తగ్గించడానికి ప్రకృతి మనకు అందించిన వరం ఈ బాదమ్ గోంద్ కతీరా. ఇది చూడటానికి జిగురులా కనిపించినా.. శరీర ఉష్ణోగ్రతను అదుపులో ఉంచుతుంది. వేడితో పాటు జీర్ణక్రియను మెరుగుపరచడం, నీరసాన్ని తగ్గించడం, మలబద్ధకం వంటి సమస్యలను దూరం చేసే సహజసిద్ధమైన ఔషధం. అయితే దీనిని ఎలా ఉపయోగించాలో, ఏయే పదార్థాలతో కలిపి ఉపయోగిస్తే మంచి ఫలితం ఉంటుందో ఇప్పుడు వివరంగా తెలుసుకుందాం.. ఈ వేసవి కాలంలో సెగలు పుట్టించే వేసవి తాపానికి బాదమ్ గోంద్ కతీరా ప్రకృతి ప్రసాదించిన వరమనే చెప్పొచ్చు. చూడటానికి స్పటిక ముక్కల్లా ఉండే ఈ సహజసిద్ధమైన జిగురు నీటిలో కొద్దిసేపు నానగానే మంచు ముక్కల్లాంటి జెల్లీగా మారి ఆరోగ్యానికి అమృతంలా పనిచేస్తుంది. శరీర ఉష్ణోగ్రతను తగ్గించి కేవలం చలువ చేయడమే కాకుండా జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. అంతేకాకుండా నీరసాన్ని తగ్గించి తక్షణ శక్తిని ఇవ్వడానికి తోడ్పడుతుంది. ఇదే విషయాన్ని అధ్యయనం సైతం పేర్కొంది. మన పూర్వీకుల నుంచి ఎండాకాలం వడదెబ్బ తగలకుండా వాడుతున్న మనం ఎలా ఉపయోగించాలో తెలుసుకుందాం..

**గోంద్ కతీరా అంటే ఏమిటి?:** సింపుల్‌గా చెప్పాలంటే ఇది ఒక చెట్టు నుంచి వచ్చే సహజసిద్ధమైన జిగురు. ఇది గట్టిగా ఒక రాయిలా ఉంటుంది. దీని స్పెషాలిటీ ఏమిటంటే దీనిని నీటిలో నానబెట్టగానే అది జెల్లీ లాగా ఉబ్బుతుంది. దీనికి ఎలాంటి రుచి ఉండదు. కాబట్టి దీనిని ఏ డ్రింక్‌లో అయినా సులభంగా కలుపుకోవచ్చు.

**గోంద్ కతీరా ప్రయోజనాలు** : ఇది నేచురల్ కూలెంట్‌గా పనిచేస్తుంది. ఇది శరీర ఉష్ణోగ్రతను తగ్గించడమే కాకుండా వడదెబ్బ తగలకుండా కాపాడుతుంది. అంతేకాకుండా ఇందులో ఫైబర్ అధికంగా ఉంటుంది కాబట్టి మలబద్ధకాన్ని నివారిస్తుంది. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ముఖ్యంగా ఎండ వల్ల కలిగే నీరసాన్ని తగ్గిస్తుంది మరియు వడదెబ్బ నుంచి కాపాడుతుంది. ఇక మూత్రంలో మంట, శరీరంలో వేడి వల్ల కలిగే ఇతర సమస్యలను అదుపు చేస్తుంది. రక్తాన్ని శుద్ధి చేయడంలో సహాయపడుతుంది. మొటిమలు తగ్గడానికి, చర్మం కాంతివంతంగా మారడానికి తోడ్పడుతుంది.

**తయారీ విధానం:** ఒక చిన్న ముక్క గోంద్ కతీరాను తీసుకుని ఒక చిన్న గిన్నెలో రాత్రంతా నానబెట్టాలి. ఉదయానికి అది తెల్లటి మంచు గడ్డలా, జెల్లీలా మారుతుంది. నీటిని వడకట్టేసి ఆ జెల్లీని తీసుకోవాలి. దీనిని ఒక గ్లాస్ చల్లటి పాలలో కొంచెం వేసుకుని కొంచెం చక్కెర లేదా పటిక బెల్లం వేసుకుని బాగా కలిపి తాగాలి. లేదా నన్నారి షర్బత్, లెమన్ జ్యూస్‌లో ఈ జెల్లీని, కొన్ని చియా సీడ్స్ కూడా కలిపి తీసుకుంటే అబ్బో అమృతంలా ఉంటుంది.

**పాటించాల్సిన జాగ్రత్తలు:** గోంద్ కతీరా తీసుకున్న రోజు నీళ్లు బాగా తాగాలి. గోంద్ కతీరాను వేడి చేయకూడదు.. నానబెట్టి చల్లగానే తీసుకోవాలి. సాధారణ గోంద్ వేడి చేస్తుంది. కాబట్టి గోంద్ కతీరా తీసుకోవాలి. కొనేటప్పుడు కూడా గోంద్ కతీరా అని అడిగి తీసుకోవాలి.

# ఈ జావ తీసుకుంటే క్యాన్సర్ దగ్గరకు రాదు- బీపీ కంట్రోల్, గుండె సేఫ్..!!



వేసవిలో ఎండ తీవ్రత పెరుగుతోంది. శరీరానికి శక్తి మరింతగా అవసరం. ఈ సమయంలో చాలా మంది జావలకు ప్రాధాన్యత ఇస్తారు. అందులో రాగి.. జొన్న జావలతో మరింత శక్తి అందుతుంది. పూర్వకాలంలో చాలా వరకు జొన్నలను ఆహారంగా తినేవారు. అందుకనే వారు అంత ఆరోగ్యంగా ఉండేవారు. జొన్నలను ఆహారంలో భాగంగా చేసుకుంటే అనేక ప్రయోజనాలను పొందవచ్చు. జొన్నల్లో మన శరీరానికి ఉపయోగపడే అనేక పోషకాలు ఉంటాయి. రాగి జావను మించి జొన్న జావలో ప్రయోజనాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. జొన్న జావలో ఆరోగ్య కరమైన ప్రయోజనాలు ఉన్నాయి. జొన్నల్లో క్యాల్షియం సమృద్ధిగా ఉంటుంది. ఇది ఎముకలను బలంగా మారుస్తుంది. జొన్నల్లో ఐరన్ సమృద్ధిగా ఉంటుంది. దీని వల్ల రక్తం తయారవుతుంది. రక్తహీనత తగ్గుతుంది. జొన్నల్లో పొటాషియం కూడా ఎక్కువగానే ఉంటుంది. ఇది బీపీని నియంత్రిస్తుంది. శరీరంలో రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా చూసుకోవచ్చు . జొన్నల్లో థయామిన్, రైబోఫ్లేవిన్, నియాసిన్, ఫోలేట్ కూడా సమృద్ధిగానే ఉంటాయి. ఇవి రోగాల నుంచి మనల్ని రక్షిస్తాయి. జొన్నలలో రెండు రకాలు ఉంటాయి. రెండింటిలో వేటిని తీసుకున్నా మనకు ఆరోగ్యకరమైన ప్రయోజనాలు కలుగుతాయి. జొన్నలను తినడం వల్ల జీర్ణవ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. జీర్ణవ్యవస్థ శుభ్రంగా మారుతుంది. ఆరోగ్య పరమైన ప్రయోజనాలు జొన్నలను తీసుకోవటం ద్వారా గ్యాస్, అసిడిటీ, మలబద్ధకం ఉండవు. వీటిని తీసుకుంటే క్యాన్సర్ పేషెంట్లకు ఎంతగానో మేలు జరుగుతుంది. క్యాన్సర్ కణాల పెరుగుదలను జొన్నల్లో ఉండే సమ్మేళనాలు అడ్డుకుంటాయి. జొన్నలతో జావను తయారు చేసేందుకు గాను జొన్న పిండిని అరకప్పు తీసుకోవాలి, మజ్జిగ ఒక కప్పు, ఉప్పు తగినంత తీసుకోవాలి. జొన్న పిండిలో కొద్దిగా నీళ్లు పోసుకునొ ఉండలు లేకుండా కలపాలి. వెడల్పాటి గిన్నెలో రెండు కప్పుల నీళ్లు పోసి మరిగించి తరువాత ఈ పిండి మిశ్రమాన్ని కలపాలి. తక్కువ మంట మీద 5 నిమిషాల పాటు ఉడికించాలి. సరిపడా ఉప్పు, పలుచని మజ్జిగ కలిపి తాగాలి. ఇష్టమైతే పచ్చిమిర్చి, కరివేపాకు తరుగు, అల్లం, ఉల్లిపాయ ముక్కలు కూడా వేసుకోవచ్చు. ఇలా రోజూ జొన్నల జావను తాగడం వల్ల ఆరోగ్యంగా ఉండవచ్చని నిపుణులు స్పష్టం చేస్తున్నారు.

# వినోద్ కాంబ్లీ ఆరోగ్యం విషమం? స్నేహితుడి కోసం రంగంలోకి సచిన్..!

క్రీడలు



భారత మాజీ క్రికెటర్ వినోద్ కాంబ్లీ ఆరోగ్యం విషమించింది. గత కొన్నేళ్లుగా తీవ్ర ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న కాంబ్లీ ఆరోగ్యం క్షీణించింది. ఆయన చికిత్స కోసం ఇప్పటికే పాత స్నేహితుడు సచిన్ టెండూల్కర్ తో పాటు పలువురు చిన్ననాటి ఫ్రెండ్స్ కూడా భారీగా ఖర్చుపెట్టారు. అయినా ఆయన కోలుకోలేకపోతున్నారు. ఈ నేపథ్యంలో మరోసారి ఆయన ఆరోగ్యం విషమించినట్లు డాక్టర్లు తెలిపారు. ఈ నేపథ్యంలో తిరిగి పాత స్నేహితుడు సచిన్ రంగంలోకి దిగారు.

శారీరకంగా మెరుగుదల సంకేతాలు కనిపిస్తున్నప్పటికీ వినోద్ కాంబ్లీ ఇంకా కోలుకోవడం లేదు. తీవ్రమైన ఆరోగ్య సమస్యలతో పోరాడుతూనే ఉన్నాడు. ఈ నేపథ్యంలో భారత క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్, కాంబ్లీకి ఆర్థిక, మానసిక మద్దతు అందించడానికి సన్నిహితులు ఏర్పాటు చేసిన ఒక వాట్సాప్ గ్రూప్‌లో చేరారు. కాంబ్లీ చిరకాల స్నేహితుడైన మార్కస్ కౌటో నేతృత్వంలో ప్రారంభమైన ఈ గ్రూప్ పలువురు మాజీ క్రికెటర్లు, శ్రేయోభిలాషులను ఒకచోట చేర్చింది. తాను కాంబ్లీ స్నేహితులతో వాట్సాప్ గ్రూప్‌ను ఏర్పాటు చేశానని, వారి పేర్లు చెప్పకుండా, వారు ఆర్థికంగా చాలా సహాయం చేస్తున్నారని కౌటో హిందుస్థాన్ టైమ్స్ కు వెల్లడించారు. కాంబ్లీ జ్ఞాపకశక్తి అంతగా బాగోలేదని, ఆరు నెలలుగా అది తగ్గలేదన్నారు. అతనికి చాలా విషయాలు గుర్తుండవన్నారు. కానీ ఏదైనా గుర్తుకు వస్తే మాత్రం గుర్తుకువస్తుంది, లేకపోతే, తిరిగి గుర్తుకురావడం కష్టమవుతుందన్నారు. కాంబ్లీ మద్యం మానేసినప్పటికీ, ఇతర సమస్యలు కొనసాగుతున్నాయని కౌటో వెల్లడించారు. తదుపరి దశలో బ్రెయిన్ స్ట్రోక్ వచ్చే అవకాశం ఉందని డాక్టర్లు తెలిపారు.

# పంజాబ్ ప్రవాహానికి రాజస్థాన్ అడ్డుకట్టలు వేస్తుందా ముల్లాన్‌పూర్‌లో హై ఓల్టేజ్ మ్యాచ్ గ్యారెంటీ!



ఐపీఎల్‌లో ఈ రోజు పంజాబ్ కింగ్స్ – రాజస్థాన్ రాయల్స్ మధ్య బిగ్ ఫైట్ జరగనుంది. ఈ సీజన్‌లో ఇప్పటి వరకు ఓటమి ఎరుగని పంజాబ్ కింగ్స్ మరో విజయం కోసం ఎదురుచూస్తుంటే.. పంజాబ్‌ను ఎలాగైనా ఓడించి తమ దెబ్బ రుచి చూయించాలని రాజస్థాన్ చూస్తోంది. హెడ్ టు హెడ్ రికార్డులలో రాజస్థాన్ 17 మ్యాచ్‌లలో గెలిస్తే, పంజాబ్ కింగ్స్ 13 మ్యాచ్‌లలో విజయం సాధించింది. ముల్లాన్‌పూర్‌లో జరిగే ఈ రోజు మ్యాచ్‌లో భారీ స్కోర్ నమోదయ్యే అవకాశం ఉంది.

ఐపీఎల్ 2026లో భాగంగా 40వ మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ – రాజస్థాన్ రాయల్స్ మధ్య ఈ రోజు రసవత్తర పోరు జరగనుంది. ముల్లాన్‌పూర్ వేదికగా జరిగే ఈ మ్యాచ్ రాత్రి 7:30 గంటలకు ప్రారంభం కానుంది. మ్యాచ్ లైవ్‌ను స్టార్ స్పోర్ట్స్, జియో హాట్ స్టార్ వేదికగా వీక్షించొచ్చు.

ఐపీఎల్ 2025 రన్నరప్‌గా నిలిచిన పంజాబ్ కింగ్స్.. అంతకుమించిన ఆటతో ఈ ఏడాది ఐపీఎల్‌ను ఏలుతోంది. ఇప్పటి వరకు ఈ సీజన్‌లో ఓటమి ఎరుగని జట్టు ఏదైనా ఉందా అంటే అది ఒక్క పంజాబ్ కింగ్స్ మాత్రమే. ఏడు మ్యాచ్‌లు ఆడిన పంజాబ్ ఆరు మ్యాచ్‌లలో విజయం సాధించింది. ఒక్క మ్యాచ్ మాత్రం వర్షం కారణంగా రద్దయింది. మొత్తం 13 పాయింట్లతో టేబుల్ టాపర్‌గా నిలిచింది.

గతేడాది దారుణంగా విఫలమైన రాజస్థాన్ రాయల్స్ ఈ ఏడాది రియాన్ పరాగ్ సారథ్యంలో పెద్ద టీమ్స్‌కి షాక్ ఇచ్చింది. ఆర్సీబీ, ముంబై, సీఎస్కేను గజగజా వణికించిన రాజస్థాన్ ఎనిమిది మ్యాచ్‌లలో ఐదు గెలిచింది. ఓడిన మూడు మ్యాచ్‌లలో రెండు సన్‌రైజర్స్ హైదరాబాద్ మీదే కావడం గమనార్హం. పది పాయింట్లతో ప్రస్తుతం నాలుగో స్థానంలో కొనసాగుతోంది.

ఇక ఐపీఎల్ చరిత్రలో పంజాబ్ కింగ్స్ – రాజస్థాన్ రాయల్స్ జట్లు 30 మ్యాచ్‌లలో తలపడ్డాయి. అందులో రాజస్థాన్ 17 విజయాలతో ఆధిపత్యం సాధించగా, పంజాబ్ 13 మ్యాచ్‌లలో విజయం సాధించింది. ఇరు జట్ల మధ్య చివరగా జరిగిన ఆరు మ్యాచ్‌లలో పంజాబ్ మూడు, రాజస్థాన్ మూడు మ్యాచ్‌లు గెలిచాయి.

# జూనియర్ ఎన్టీఆర్ కోసం ధనుష్‌ను వదిలేసిన హీరోయిన్

సినిమా

దక్షిణాది చిత్ర పరిశ్రమలో ఇప్పుడు ఎక్కడ చూసినా రుక్మిణి వసంత్ పేరే వినిపిస్తోంది. 'సప్త సాగరదాచే ఎల్లో' సినిమాతో కుర్రకారు గుండెల్లో తిష్ట వేసిన ఈ కన్నడ కస్తూరి, ఇప్పుడు పాన్ ఇండియా లెవల్లో తన అదృష్టాన్ని పరీక్షించుకుంటోంది. అయితే, ఒకేసారి ఇద్దరు అగ్ర హీరోల సినిమాల్లో అవకాశం వచ్చింది. కానీ అందులో ఒకరిని మాత్రమే ఎంచుకోవాల్సి రావడంతో ఈ బ్యూటీ ఒక సాహసోపేతమైన నిర్ణయం తీసుకుంది. సినీ పరిశ్రమలో అగ్ర కథానాయికగా ఎదగాలంటే కేవలం అందం, అభినయం ఉంటే సరిపోదు.. సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకునే నేర్పు కూడా ఉండాలి. ప్రస్తుతం నటి రుక్మిణి వసంత్ సరిగ్గా ఇదే చేస్తోంది. యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్, కోలీవుడ్ స్టార్ ధనుష్.. ఈ ఇద్దరిలో ఒకరిని ఎంచుకోవాల్సిన పరిస్థితి వస్తే, ఆమె ఎన్టీఆర్ వైపు మొగ్గు చూపింది. తెలుగు, తమిళం, కన్నడ పరిశ్రమల్లో ప్రస్తుతం ఇది హాట్ టాపిక్ గా మారింది. ధనుష్ సరసన సారా అర్జు ప్రస్తుతం రుక్మిణి వసంత్, మాస్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ – ఎన్టీఆర్ కాంబినేషన్‌లో వస్తున్న హై వోల్టేజ్ యాక్షన్ ఎంటర్టైనర్ 'డ్రాగన్'లో హీరోయిన్‌గా నటిస్తోంది. షూటింగ్ షెడ్యూల్స్ అనుకున్న దానికంటే ఆలస్యం కావడంతో, ఎన్టీఆర్ సినిమాకు అదనపు డేట్లు అవసరమయ్యాయి. ఈ క్రమంలో కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ సరసన నటించే అవకాశాన్ని వదులుకోవాల్సి వచ్చింది. ధనుష్ కొత్త ప్రాజెక్ట్ నుంచి రుక్మిణి తప్పుకోవడంతో, ఆ లక్కీ ఛాన్స్ 'పొన్నియిన్ సెల్వన్', 'ధురంధర్' ఫేమ్ సారా అర్జున్‌ను వరించింది. చైల్డ్ ఆర్టిస్ట్‌గా మెప్పించిన సారా, ఇప్పుడు ధనుష్ సరసన హీరోయిన్‌గా



తన అదృష్టాన్ని పరీక్షించుకోబోతోంది. తెలుగులో 'యుఫోరియా' వంటి చిత్రాలతో గుర్తింపు తెచ్చుకున్న సారాకు ఇది కెరీర్ పరంగా పెద్ద బ్రేక్ అని చెప్పవచ్చు.

**రుక్మిణి లెక్కలు వేరేలా ఉన్నాయి**

ఎన్టీఆర్ సినిమా కోసం ధనుష్ వంటి హీరో సినిమాను వదులుకోవడం ఒక రకంగా రిస్క్ అనిపించినా, రుక్మిణి లెక్కలు వేరేలా ఉన్నాయి. 'కేజీఎఫ్', 'సలార్' వంటి చిత్రాలతో ఇండియన్ బాక్సాఫీస్‌ను షేక్ చేసిన ప్రశాంత్ నీల్ సినిమాలో హీరోయిన్‌గా నటిస్తే, ఆ గుర్తింపు దేశవ్యాప్తంగా వస్తుందని ఆమె నమ్మకం. 'కాంతార' సినిమాలతో ఇప్పటికే పాన్ ఇండియా స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న రుక్మిణి, ఇప్పుడు 'డ్రాగన్'తో తన స్థానాన్ని సుస్థిరం చేసుకోవాలని చూస్తోంది. ప్రస్తుతం నేషనల్ క్రష్‌గా ఉన్న రష్మిక మందన్నకు గట్టి పోటీ ఇచ్చే సత్తా ఉన్న హీరోయిన్ రుక్మిణి అని సినీ విశ్లేషకులు అభివర్ణిస్తున్నారు. రుక్మిణి చేతిలో మరికొన్ని క్రేజీ ప్రాజెక్టులు ఉన్నాయి. శివకార్తికేయన్ సరసన ఏఆర్ మురుగదాస్ దర్శకత్వంలో వస్తున్న సినిమాలో కూడా నటిస్తోంది. ఒకవైపు కమర్షియల్ సక్సెస్, మరోవైపు స్టార్ హీరోల సినిమాలతో ఈ అమ్మడు తన భవిష్యత్తును చాలా చక్కగా ప్లాన్ చేసుకుంది.





# రజినీకాంత్‌కి విలన్‌గా విజనరీ డైరెక్టర్.. ఏం ట్విస్ట్ ఇచ్చారయ్యా!

సూపర్ స్టార్ రజనీకాంత్ 173వ చిత్రంలో సంచలన దర్శకుడు శంకర్ విలన్‌గా నటించబోతున్నారనే వార్త ఇప్పుడు కోలీవుడ్‌లో హాట్ టాపిక్ అయ్యింది. కమల్ హాసన్ నిర్మాణంలో, 'డాన్' ఫేమ్ సిబి చక్రవర్తి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ భారీ ప్రాజెక్టులో శంకర్ నెగెటివ్ రోల్ పోషించనున్నట్లు సమాచారం. గతంలో రజనీకాంత్‌కు 'రోబో', 'శివాజీ' వంటి బ్లాక్ బస్టర్లు ఇచ్చిన శంకర్, ఇప్పుడు తలైవార్‌ను ఢీకొట్టబోతుండటం విశేషం. అనిరుధ్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రం 2027 సంక్రాంతికి విడుదల కానుంది. ఇండియన్ సినీ ఇండస్ట్రీలో అగ్ర హీరోలుగా వెలుగొందుతున్న సూపర్ స్టార్ రజనీకాంత్, ఉలగనాయగన్ కమల్ హాసన్ దశాబ్దాల తర్వాత ఒకే ప్రాజెక్ట్ కోసం చేతులు కలపడం ఇప్పటికే దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. కమల్ హాసన్ నిర్మాణ సంస్థ 'రాజ్ కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్' నిర్మిస్తున్న రజనీకాంత్ 173వ చిత్రం గురించి ఇప్పుడు ఒక మైండ్ బ్లోయింగ్ వార్త ఫిల్మ్ నగర్ వర్గాల్లో చక్కర్లు కొడుతోంది. ఈ సినిమాలో విలన్ పాత్ర కోసం ఏకంగా ఒక దిగ్గజ దర్శకుడిని రంగంలోకి దించుతున్నట్లు సమాచారం. మొదట ఈ ప్రతిష్టాత్మక చిత్రానికి సీనియర్ దర్శకుడు సుందర్.సి దర్శకత్వం వహిస్తారని వార్తలు వచ్చాయి. అయితే కొన్ని అనివార్య కారణాల వల్ల ఆయన ఈ ప్రాజెక్ట్ నుండి తప్పుకోవడంతో ఈ భారీ బాధ్యతను యువ దర్శకుడు సిబి చక్రవర్తికి అప్పగించారు. శివకార్తికేయన్ హీరోగా వచ్చిన 'డాన్' సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్న సిబి చక్రవర్తి ఇప్పుడు ఏకంగా తలైవార్‌ను డైరెక్ట్ చేసే గోల్డెన్ ఛాన్స్ దక్కించుకున్నారు. అనిరుధ్ రవిచందర్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తుండటంతో అంచనాలు మరింత పెరిగాయి.

## విలన్‌గా శంకర్ ..నిర్మాతగా కమల్

ఈ సినిమాకు సంబంధించి అత్యంత ఆసక్తికరమైన విషయం ఏమిటంటే.. ఇందులో ప్రతి నాయకుడి పాత్ర కోసం విజనరీ డైరెక్టర్ శంకర్‌ను సంప్రదించారట. శంకర్ దర్శకత్వంలో రజనీకాంత్ 'శివాజీ', 'రోబో', '2.0' వంటి విజువల్ వండర్స్ చేశారు. తనకు అద్భుతమైన బ్లాక్‌బస్టర్స్ ఇచ్చిన శంకర్‌తో రజనీకాంత్ ఢీకొట్టబోతుండటం అభిమానులకు పూనకాలు తెప్పించే వార్తనే చెప్పాలి. దర్శకుడు సిబి చక్రవర్తి చెప్పిన కథ, పాత్రలోని వైవిధ్యం నచ్చడంతో శంకర్ కూడా ఈ సినిమాలో నటించడానికి సానుకూలంగా స్పందించినట్లు తెలుస్తోంది. దీనికి తోడు నిర్మాత కమల్ హాసన్ కూడా ఈ చిత్రంలో ఒక పవర్‌ఫుల్ అతిథి పాత్రలో కనిపిస్తారనే ప్రచారం సినిమాపై హైప్‌ను నెక్స్ట్ లెవెల్‌కు తీసుకెళ్లింది.

# మీడియా రంగంలో మహిళల ప్రాధాన్యత పెరగాలి

## మ్యాగజిన్ ఆవిష్కరణలో వక్తలు



జనసమయం పక్ష పత్రికను ప్రారంభించిన
వనపర్తి రెవిన్యూ డివిజన్ ఆఫీసర్ సుబ్రమణ్యం, జర్నలిస్టులు



జనసమయం పక్ష పత్రికను ప్రారంభించిన కాంగ్రెస్ మాజీ
పిసిసి నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి దంపతులు



జనసమయం పక్ష పత్రికను ప్రారంభించిన పాలమూరు జర్నలిస్టులు



జనసమయం పక్ష పత్రికను ప్రారంభించిన ఎస్సీ,ఎస్టీ,బి.సి.
మైనార్టీ ఫోరం జాతీయ అధ్యక్షులు జెట్టి ధర్మరాజు

మహబూబ్‌నగర్, జన సమయం ప్రతినిధి: హైదరాబాద్, వనపర్తి కేంద్రాలుగా వెలువడుతున్న నూతన మ్యాగజిన్ జన సమయం ముందు ముందు ప్రజలవార్తలు చూరగొని జనహితం కావాలని వక్తలు ఆకాంక్షించారు. జన సమయం మ్యాగ్జిన్ ను జిల్లా కేంద్రంలోని ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్ లో ఆవిష్కరించారు. రాజకీయ సామాజిక అభివృద్ధి ఇతర అంశాలను దృష్టిలో ఉంచుకొని వార్త కథనాలు ఉండాలని పలువురు సూచించారు. భవిష్యత్తులో మంచి పేరు సంపాదించడానికి ఒక మహిళ ఎడిటర్ ముందుకు రావడం హర్షించదగ్గ విషయము అన్నారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ పౌండర్ మంగళగిరి యాదగిరి లాంచనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎడిటర్ సంధ్యకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీ డబ్ల్యూ జె ఎఫ్ రాష్ట్ర కో కన్వీనర్ డాక్టర్ బండి విజయకుమార్, ఫౌండర్ సీనియర్ జర్నలిస్టు ఏ మూలనర్సింలు, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఎండి రఫీ, వర్కింగ్ ప్రెసిడెంట్ గండేటి నర్సింలు,ముదిరాజ్ సంఘం నాయకుడు మైత్రి యాదయ్య, మురళి, ఎమ్మార్పీఎస్ నాయకుడు బోయపల్లి నర్సింలు, పూలే అంబేద్కర్ జాతర నాయకుడు సిరసనోళ్ళ బాలరాజు, ఫెడరేషన్ జాతీయ కౌన్సిల్ సభ్యుడు ఎం.డి మొయిజ్ , వార్త వేదిక ఎడిటర్ చంద్రశేఖర్ గౌడ్, జర్నలిస్టులు కాజా మైనుద్దీన్, అఫ్రోజ్ ఖాన్, తెలుగు సత్తా మనది ఎడిటర్ ఆశన్న ముదిరాజ్, ఎలక్ట్రానిక్ మీడియా కార్యదర్శి నరసింహులు ఎండి పృథ్వి కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జన సమయం కావాలి జనహితం

## టీడబ్ల్యూజేఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు మామిడి సోమయ్య



జనసమయం పక్ష పత్రికను ప్రారంభించిన టిడబ్ల్యుజెఎఫ్ రాష్ట్ర కన్వీనర్ మామిడిసోమయ్య, కో-కన్వీనర్ డా॥బండివిజయ్‌కుమార్



జనసమయం పక్ష పత్రికను ప్రారంభించిన వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభీ,వనపర్తి జర్నలిస్టులు



జనసమయం పక్ష పత్రికను ప్రారంభించిన సీనియర్ జర్నలిస్టు యం.యాదగిరి, ప్రింటర్ మైత్రి యాదయ్య, పాలమూరు జర్నలిస్టులు



జనసమయం పక్ష పత్రికను ప్రారంభించిన ఐఎఫ్‌డబ్ల్యుజె జాతీయ ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం



జనసమయం పక్ష పత్రికను ప్రారంభించిన అచ్చంపేట జర్నలిస్టులు



జనసమయం పక్ష పత్రికను ప్రారంభించిన నారాయణ పేట జర్నలిస్టులు

**Editor, Publisher & Owner, & Place of Publication:** V. YADAMMA H.No. C154,Parvathapur Village,Ghanapur Mandal Wanaparthy Dist.Telangana - 509380, email : janasamayam@gmail.com, **Cell : 9381205266,8977022449**
**Printed at :** Mythri Art Printers, Shop No. 10, Dcc Bank Complex, Mahabubnagar,Telangana-509001.
**Office :** H.No. 4-42-332, Chennareddy Nagar, Asbestos Colony, Hyderabad (TG) 500037 www.janasamayam.com